జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, అడ్వర్టైజ్‌మెంట్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 15 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## నదుల అనుసంధానం జరగాలి

# ప్రతీ ఎకరాకు నీరందాలి





- సంఘాల ప్రతినిధులే ఇంజనీర్లుగా మారి నీటి నిర్వహణను చేపట్టాలి
- 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- నీటి వినియోగదారుల సంఘాల సమావేశంలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

నదుల అనుసంధానం జరగాలి, ప్రతీ ఎకరాకు నీరందించటమే భూమాతకు ఇచ్చే మనమిచ్చే జలహారతి అని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతిలో గురువారం నిర్వహించిన నీటి వినియోగదారుల సంఘాల సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. గతంలో నీటి పరిరక్షణ కోసం వాటర్ షెడ్ డెవలప్మెంట్ చేశాం. అడవుల చుట్టూ కాంటూర్ ట్రెంచ్ లు తవ్వి, ప్రతీ చోటా భూగర్భజలాలు పెంచే ప్రయత్నం చేశాం. 201924లో తిరుమలలో లడ్డూ ప్రసాదాన్ని గత పాలకులు కల్తీ చేశారు. రసాయనాలు కలిపి దాన్ని నెయ్యిగా సరఫరా చేశారు. మహాపాపం చేసి భగవంతుడి పట్ల ఘోర అపచారం చేశారు. రూ.20 లక్షల కోట్ల మేర పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఆ పరిశ్రమలన్నింటికీ నీళ్లు ఇవ్వాల్సి ఉంది. వ్యవసాయానికి 900 టీఎంసీలు, పరిశ్రమలకు 40 టీఎంసీలు, తాగు నీటి కోసం 200 టీఎంసీల నీరు అవసరం. ప్రతీ ఏటా 1300 టీఎంసీల నీటితో మన రాష్ట్ర అవసరాలు తీరతాయి. 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయి. వీటన్నిటిలో 1300 టీఎంసీలకుపైగా నీటిని నిల్వ చేసుకోగలం. ఈ ఏడాది 862 టీఎంసీల నీళ్లు మన జలాశయాల్లో జల కళతో - మిగతా3లో



## కాంగ్రెస్‌కు ఒక లక్ష్యం, ప్రణాళిక లేదు

- రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగం
- దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు
- 'ఎన్డీయే హయాంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుంది
- దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది
- దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు
- గతంలో భారత్‌తో ఒప్పందానికి పలు దేశాలు ముందుకు వచ్చేవి కాదు
- దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు




## బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు

- అసెంబ్లీలో మమతా బెనర్జీ కీలక ప్రకటన
- సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
- బీఎస్ఎఫ్ అధికార పరిధి నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

## కుట్రతోనే ప్రధాని సీటును కాంగ్రెస్ ఎంపీలు చుట్టుముట్టారు

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
- భద్రత దృష్ట్యా సభకు రావద్దని ప్రధానికి సలహా ఇచ్చా
- ప్రతిపక్షాలకు చెందిన మహిళా ఎంపీలు ప్రధాని సీటు ముందు నిల్చొని నిరసన తెలిపారు
- 'కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి ఊహించని సంఘటనకు పాల్పడవచ్చని నాకు విశ్వసనీయ సమాచారం అందింది



## 'ఏఐ4 ఏపీ పోలీస్'తో

# నూతన ప్రాజెక్ట్




- ఇకపై త్వరగా కేసుల పరిష్కారం.. ఆరు నెలల్లో అన్ని జిల్లాల్లో అమలు
- మూడు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసి 8 మాడ్యుల్స్ అమలు ప్రారంభించిన డీజీపీ
- నేర పరిశోధన, కేసులను త్వరగా పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందన్న హరీష్ కుమార్ గుప్తా
- 'ఏఐ4 ఏపీ పోలీస్' ప్రాజెక్ట్‌లో ఎనిమిది మాడ్యూల్స్ కీలకం కానున్నాయి

**అమరావతి**

పోలీసింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతికతను జోడిస్తున్నారు. "ఏఐ4 ఏపీ పోలీస్" పేరుతో నూతన ప్రాజెక్ట్‌ను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రారంభించారు. మూడు జిల్లాల్లో ఈ పైలెట్ ప్రాజెక్ట్‌ను అమలు చేయనున్నారు. నేర పరిశోధన, కేసులను త్వరగా పరిష్కరించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగపడుతుందని డీజీపీ అన్నారు. - మిగతా3లో



## బొగ్గు గనిలో పేలుడు.. 10 మంది మృత్యువాత

- మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు
- ఘటనలో 10 మంది కార్మికులు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో ఎక్కువ మంది అసోం వాసులుగా అనుమానం
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

## కల్తీ నెయ్యి దోషుల్ని

# వదిలిపెట్టం

- తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వలేదు
- భగవంతుడి మీద పగ పట్టిన వారు మట్టికొట్టుకుపోతారు
- మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**అమరావతి**

కల్తీ నెయ్యి కేసులో దోషుల్ని వదిలిపెట్టం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాంపు కార్యాలయంలో బిజెపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశం అయ్యారు. అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ.. ఏడుకొండలవాడికి రెండు కొండలు చాలు అన్న ఆలోచనా విధానం నుంచి, శ్రీ వెంకటేశ్వరస్వామికి ఉన్నది రెండే కొండలు అన్న వారసత్వం నుంచి - మిగతా3లో



## అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన

- పీయూష్ గోయల్
- రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన
- ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని వెల్లడి
- మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందన్న పీయూష్ గోయల్

## జీవనోపాధి ప్రణాళికలను

# సిద్ధం చేయండి

- అధికారులను ఆదేశించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- సెర్ప్‌ఎఫ్.పి.ఓల నిర్మాణం, వాటి బలోపేతం, ప్రస్తుత స్థాయిని అంచనా వేసేందుకు ఒక ప్రత్యేక 'టూల్' అభివద్ధిపై చర్చ
- విజయవంతమైన ఎఫ్.పి.ఓల కేస్ స్టడీలను వీడియో డాక్యుమెంటరీలుగా రూపొందించాలి
- సూచించారు. ఎన్.జి.ఓల పురోగతిని సమీక్షించడానికి ఒకే రకమైన ఫార్మాట్‌ను రూపొందించాలి



**అమరావతి**

గ్రామీణ జీవనోపాధుల అభివద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలను రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో అనుసంధానం చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం విజయవాడలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ప్రధాన కార్యాలయంలో ఎఫ్.పి.ఓలకు సాంకేతిక సహకారం అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల (ఎన్ జి వోల) ప్రతినిధులు, సెర్ప్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం - మిగతా3లో

# రాజ్యసభకు చిరంజీవి?



**విజయవాడ :** ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి 20 నెలల పాలన పూర్తి చేసుకుంది. ప్రజల్లో ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే టిడిపి శ్రేణులు గట్టిగానే ఢీకొడుతున్నాయి. వారితో పోల్చుకుంటే జనసేన నేతలు స్పందించడం లేదు. దీనిపైనే చర్చ నడుస్తుండగా పార్టీ శ్రేణులకు గట్టి సంకేతాలు పంపారు పవన్ కళ్యాణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గట్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. వారిద్దరి మధ్య కీలక రాజకీయ చర్చలు జరిగాయి. లడ్డూ వివాదం నేపథ్యంలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో అనుసరించాల్సిన అంశాలపై వారిద్దరి మధ్య చర్చ సాగింది. సహజంగానే ఇద్దరు నేతల ఏకాంత భేటీ అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి అయి ఉంటుంది. మరోవైపు ఇటీవల పవన్ ఢిల్లీ వెళ్లి వచ్చారు. దీంతో ఇద్దరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. తిరుమల లడ్డూ తయారీకి సంబంధించి వాడిన నెయ్యిలో వైసిపి హయాంలో జంతు కొవ్వు కలిసిందన్నది ప్రధాన ఆరోపణ. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం గత కొద్ది నెలలుగా విచారణ చేపట్టింది. ఇటీవల కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మరోవైపు సిబిఐ ల్యాబ్ నిర్ధారణ అంటూ ఒక విషయం బయటపడింది. ఆ నెయ్యిలో జంతు కొవ్వు కలపలేదన్నది ఒక వాదన. వాడినది మాత్రం ఆవు పాలతో తయారు చేసిన నెయ్యి కాదని.. కొన్ని రసాయనాల మిశ్రమాలతో తయారు చేసింది అంటూ మరో వాదన. ఈ విషయంలో అధికార విపక్షాల మధ్య గట్టి ఫైట్ నడుస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వెలిసాయి. దానికి వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాప ప్రక్షాళన యాత్ర చేపట్టింది. అందులో భాగంగా మాజీమంత్రి అంబటి రాంబాబును టిడిపి శ్రేణులు అడ్డగించాయి. ఈ క్రమంలో ఆయన సీఎం చంద్రబాబుపై బూతు వ్యాఖ్యలు చేశారు. ఆయన అరెస్టు జరిగింది. ఈరోజు అంబటి కుటుంబ సభ్యులను జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. అయితే ఈ ఎపిసోడ్ నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఇటీవల ఢిల్లీ వెళ్లి వచ్చారు పవన్ కళ్యాణ్. కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. అయితే హోం శాఖ మంత్రి అమిత్ షాను కలవడం మాత్రం కొత్త చర్చకు దారితీసింది. రాజ్యసభ పదవి కోసమే పవన్ ఢిల్లీ వెళ్లారని ప్రచారం జరిగింది. ఈ ఏడాది జూన్లో ఏపీ నుంచి నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని.. టిడిపికి చెందిన సానా సతీష్ పదవీ విరమణ చేయనున్నారు. గతంలో నాలుగు రాజ్యసభ పదవులకు గాను.. బిజెపి, టిడిపి రెండు పదవులు చొప్పున తీసుకున్నాయి. జనసేనకు రాజ్యసభలో ఇంతవరకు ప్రాతినిధ్యం లేదు. అందుకే ఈసారి తమకు చాన్స్ ఇవ్వాలని కోరేందుకు పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లినట్లు ఒక ప్రచారం అయితే మాత్రం జరిగింది. అయితే ఈరోజు సీఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ రాజ్యసభ పదవుల కోసమేనన్న చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనసేనకు ఒక రాజ్యసభ పదవి ఖాయమని తెలుస్తోంది. ప్రధానంగా లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ చిరంజీవి పేరు తెరపైకి తెస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చిరంజీవిని రాజ్యసభకు పంపితే జరిగే లాభనష్టాలు గురించి వారిద్దరూ చర్చించుకున్నట్లు కూడా టాక్ నడుస్తోంది. గతంలో కూడా చిరంజీవి విషయంలో రకరకాల ప్రచారాలు జరిగాయి. వైసిపి కూడా చిరంజీవిని రాజ్యసభకు ప్రమోట్ చేయాలని ప్రయత్నించినట్లు ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు మరోసారి పవన్ చిరంజీవిని రాజ్యసభకు పంపిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే రాజకీయాలకు దూరంగా.. సినిమాల్లో బిజీగా ఉన్నారు చిరంజీవి. అందుకే ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందనేది తెలియాలి.

# పిపిపి విధానంలో కుంకుమసాగు



విశాఖపట్టణం : పిపిపి మోడల్ కింద లంబసింగిలో పెద్ద ఎత్తున కుంకుమ పువ్వును పండించడానికి కంపెనీలకు అనుమతించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల పనితీరును సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక గిరిజన వర్గాల భాగస్వామ్యంతో కుంకుమ పువ్వు సాగుకు పిలుపునిచ్చారు. "స్థానిక గిరిజన వర్గాల భాగస్వామ్యంతో పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్) మోడల్ కింద లంబసింగిలో పెద్ద ఎత్తున కుంకుమ సాగును చేపట్టడానికి సిద్ధంగా ఉన్న కంపెనీలకు అనుమతి ఉంటుంది" అని చంద్రబాబు ప్రకటనలో తెలిపారు. ఆంధ్రా కశ్మీర్గా పిలుచుకునే లంబసింగి, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి మండలంలోని ఒక చిన్న గ్రామం. లంబసింగి ఇప్పటికే కాఫీ, మిరియాలు మరియు స్ట్రాబెర్రీ పంటలను పండిస్తోంది. ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సాగును అభివృద్ధి చేయాలని, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాలతో పాటు అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. అరటి ఉత్పత్తిలో దక్షిణాది రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉన్నప్పటికీ, ఎగుమతుల్లో లోపం ఉందని ముఖ్యమంత్రి గమనించారు. దానిపై ప్రధానంగా దృష్టి పెట్టి ఎగుమతులను పెంచాలని అధికారులకు సూచించారు. ఆక్వాకల్చర్ గురించి ఆలోచిస్తూ, ఆక్వాకల్చర్ కార్యకలాపాల నమోదు తప్పనిసరి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ను దేశంలోనే అతిపెద్ద సహజ వ్యవసాయ కేంద్రంగా మార్చడానికి చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. త్వరలోనే మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమల యజమానులతో సమావేశం ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం కూడా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. విజయవాడలో పీపీపీ విధానంలో పూల మార్కెట్ నిర్మించడానికి కూడా చంద్రబాబు ఓకే చెప్పారు. డిజి రైతుబజార్ యాప్, వ్యవసాయ యంత్ర పరికరాలు అందించేందుకు ఏపీ ఏఐఎంఎస్ యాప్, కిసాన్ డ్రోన్ యాప్లను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. రాష్ట్రాన్ని ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు సీఎం చంద్రబాబు. ఇప్పుడు 18 లక్షల మందికిపైగా రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారని దాన్ని నాలుగేళ్లలో 50 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రకృతి ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రేస్‌బిలిటీ సౌకర్యాలు పూర్తి చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంపై సుభాష్ పాలేకర్‌తో శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులు తెలిపారు. రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, దీంతో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గి, పంట ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందన్నారు చంద్రబాబు. ఏఐ ఆధారిత క్రాప్ అడ్వయిజరీ 'భారత్ విస్తార్' వంటి వాటిని రాష్ట్రంలోనూ వినియోగించుకోవాలన్నారు. యూఎస్, ఈయూతో ట్రేడ్ ఒప్పందం వేళ రాష్ట్రం నుంచి రొయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు మరింత అవకాశం కలిగిందని అధికారులు వివరించగా, అయితే నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చూడాలని సీఎం అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించి కేంద్ర పాలసీలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని చెప్పారు.

# అరవ బలిపశువు అయ్యారా



**కడప :** రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం వెనక కుట్ర జరిగిందన్న ప్రచారం జరుగుతుంది. అరవశ్రీధర్ చేసింది తప్పే. వివాహిత మహిళతో సంబంధాన్ని కొనసాగించడాన్ని ఎవరూ అంగీకరించరు. అలాగే మహిళ కూడా ఎమ్మెల్యే కావడంతో అరవ శ్రీధర్ అంటే ఇష్టపడి దగ్గరయ్యారు. అయితే వీరు విడిపోవడానికి అనేక కారణాలు వినిపిస్తున్నాయి. అరవ శ్రీధర్ వ్యవహారంపై లైంగిక వేధింపులు రావడంతో జనసేన పార్టీ వెంటనే త్రిసభ్య కమిటీని నియమించింది. నిన్న విచారణ కూడా పూర్తి చేసింది. నివేదిక ఏమిస్తుందన్నది చూడాలి. అయితే అరవ శ్రీధర్ వ్యవహారంలో కొత్త కోణం బయటపడుతుంది. ఎస్సీ యువకుడు కావడంతో కొందరు కావాలనే తమ పట్టు నుంచి జారి పోతారని భావించి ఇద్దరి మధ్య గ్యాప్ క్రియేట్ చేశారంటున్నారు. జనసేన నేత, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై పోలీసు కేసు కూడా నమోదయింది. ఓ మహిళా ఉద్యోగి లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడం సంచలనం కలిగించింది. మరొకవైపు అరవ శ్రీధర్ ను సదరు మహిళ పాతిక కోట్ల రూపాయలు డిమాండ్ చేసి బెదిరించిందని ఆరోపణలు కూడా వినిపించాయి. ఓ మహిళ మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసినా అరవ శ్రీధర్ పై కేసు నమోదు చేయలేదని విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఎట్టకేలకు అరవ శ్రీధర్ పై కేసు నమోదైంది. తిరుపతి జిల్లా ఎస్పీకి ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కూడా ఈ కేసులో దర్యాప్తును వేగంగా కొనసాగించి వాస్తవాలు బయటకు తీసుకు వచ్చే అవకాశాలున్నాయి. అయితే సాధారణంగా ఎస్సీ నియోజకవర్గం అంటే అగ్ర కులాల పెత్తనం ఉంటుంది. దాదాపు అన్ని ఎస్సీ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అదే పరిస్థితి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనూ ఎస్సీ ఎమ్మెల్యేలపై అగ్రవర్ణాల నేతల పెత్తనం ఎక్కువగా కనపడేది. కొందరు ధైర్యంగా ఎదురుతిరుగుతారు. చాలా మంది ఎమ్మెల్యే పదవి చాలు అని మౌనంగా ఉంటారు. అరవ శ్రీధర్ కు రైల్వే కోడూరులో అసలు పనే లేదట. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అసలు పెత్తనం చేసేది మాత్రం టీడీపీకి చెందిన నేతగా చెబుతున్నారు. అతని కనుసన్నల్లోనే ఈ వ్యవహారం సాగుతుంది. ఇద్దరు కలసి ఉండాలని భావించినా ఆ మహిళ అరవ శ్రీధర్ కు తోడుగా ఉంటే తమ పనులు చెల్లుబాటు కావని భావించి ఇద్దరినీ దూరం చేశారంటున్నారు. తొలి నుంచి అరవ శ్రీధర్ ఆ కుటుంబానికి సేవకుడిగానే ఉంటున్నారన్నది టాక్. గత ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ రైల్వే కోడూరు నియోజకవర్గం అభ్యర్థిగా యనమల భాస్కరరావును బహిరంగంగానే ప్రకటిం చారు. యనమల భాస్కర్ రావు స్వతంత్రంగా ఆలోచించే వ్యక్తి కావడంతో అతను ఎమ్మెల్యే అయితే తమ పనులు సాగవని భావించి టీడీపీ నేత ఒకరు చక్రం తిప్పి చివరి నిమిషంలో వైసీపీలో ఉన్న అరవ శ్రీధర్ ను జనసేనలోకి చేర్పించి టిక్కెట్ ఇప్పించారంటున్నారు. అరవ శ్రీధర్ ఏ ప్రారంభోత్సవం, శంకుస్థాపన, ప్రభుత్వ కార్యక్రమాల్లోనైనా నాలుగో స్థానంలోనే ఉంటారని చెబుతున్నారు. ఆ టీడీపీ నేత కుటుంబంలోని ముగ్గురు ముందు వరసలో ఉంటారు. పనిపాటా లేక ఈ యువతికి దగ్గరయ్యారన్నది అందుతున్న సమాచారం మేరకు తెలుస్తోంది. ఆ యువతి చదువుకున్నది కావడంతో తమకు ఇబ్బందిగా మారుతుందని భావించి టీడీపీ నేత ఇద్దరినీ దూరం చేయడంతోనే ఈ వివాదం రచ్చకెక్కిందంటున్నారు.

## నదుల అనుసంధానం జరగాలి..

## ప్రతీ ఎకరాకు నీరందాలి

-మొదటిపేజీ తరువాయి

కళకళలాడుతున్నాయి. నీటి వనరుల వివరాలను డిజిటలైజ్ చేసి నీటి నిల్వలు, వినియోగం వివరాలు తెలిసేలా చర్యలు తీసుకుంటాం. పోలవరం ప్రాజెక్టును ధ్వంసం చేసి..డయాఫ్రామ్ వాల్ ను నీట ముంచేశారు. రూ.440 కోట్ల విలువైన డయాఫ్రం దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ దాని పునర్నిర్మాణం కోసం రూ.1000 కోట్లు ఖర్చు అవుతోంది. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టును పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తాం. పోలవరం ఎడమ కాలువతో వంశధారను అనుసంధానం చేసి ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేస్తాం. అటు నల్లమల సాగర్ తోనూ అనుసంధానించి రాయల సీమకూ నీరు తరలిస్తాం. గోదావరి, కృష్ణా నదుల ద్వారా 5 వేల టీఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయి. కేవలం 200 టీఎంసీల వరద నీటిని నల్లమలసాగర్ కు తరలించి కరవును తరిమికొట్టాలన్నదే మా ప్రయత్నం. తెలంగాణ రాష్ట్రం గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది. విభజన జరిగిన తర్వాత ప్రాజెక్టు పూర్తి చేసినా మనం అభ్యంతరం చెప్పలేదు. మన తెలుగు సోదరులే అక్కడా ఉన్నారు. మనవాళ్లే నీళ్లు వినియోగించుకుంటే అందరికీ సంతోషమే. వారు నీళ్లు వినియోగించుకున్నా ఏపీకి అభ్యంతరమే లేదు. నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులే ఇంజనీర్లుగా మారి నీటి నిర్వహణను చేపట్టండి. వినూత్న ప్రయోగాలు చేయండి అని సీఎం చంద్రబాబు సూచించారు.

## కల్తీ నెయ్యి దోషుల్ని వదిలిపెట్టం

-మొదటిపేజీ తరువాయి

పుట్టినవారు తిరుమల పవిత్రతను దిగజార్చేందుకు ఏ స్థాయికైనా దిగజారుతారు. వారు భగవంతుడి మీదే పగ పట్టారన్నారు. భగవంతుడి మీద పగ పట్టిన వారు మట్టికొట్టుకుపోతారని తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వలేదు. లడ్డూ తయారీకి వినియోగించిన నెయ్యి అసలు పాల నుంచి చేసిందే కాదని రిపోర్టులో పేర్కొన్నట్టు చెప్పారు. చేసిన తప్పుకి క్షమాపణ కోరకుండా ఎదురు మమ్మల్ని క్షమాపణ చెప్పమని బుకాయిస్తున్నారన్నారు. ఇది హిందూ విశ్వాసాల మీద జరిగిన దాడి. తప్పు చేసిన వారు ఏడుకొండల వాడికి క్షమాపణ చెప్పి తీరాల్సిందే. కల్తీ నెయ్యి కేసులో దోషుల్లో ఏ ఒక్కరినీ కూటమి ప్రభుత్వం వదలదని హెచ్చరించారు. దేవాలయాలపై దాడులు జరిగితే పిచ్చోడి పనన్నారు. 2019 నుంచి 2024 వరకు జరిగిన వైసీపీ పాలనలో ఎన్నో దేవాలయాలపై దాడులు జరిగాయి. అన్నీ మతపరంగా సున్నితమైన అంశాలే. రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహానికి శిరచ్ఛేదం చేస్తే ఎవరో ఆకతాయి చేశాడు. పిచ్చోడు చేశాడని చెప్పారు. పిఠాపురంలో దేవతా విగ్రహాలకు అశుద్ధం పూస్తే అదీ పిచ్చోడి పనే అన్నారు. కనకదుర్గమ్మ ఆలయంలో వెండి సింహాలు చోరీకి గురై పోతే కొత్తది కొనుక్కోవచ్చంటూ తేలికగా మాట్లాడారు. అంతర్వేదిలో రథం తగులబెడితే అదీ ఎవరో పిచ్చోడి పనే అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు 219కి పైగా జరిగాయి. ఒక్క అంశంలోనూ సరైన చర్యలు తీసుకున్నది లేదు. ఇలాంటి అంశాల్లో ఏ రోజూ రాజకీయ ప్రయోజనాల గురించి ఆలోచించలేదు. ఎ జంతు కొవ్వు ఉందని ఎన్.డి.డి.బి. రిపోర్టు చెప్పింది. కల్తీ జరిగిందని 2022లోనే తెలిసినా వైసీపీ హయాంలో రిపోర్టు తొక్కిపెట్టారు. మీడియా సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేష్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధి ప్రణాళికలను సిద్ధం చేయండి

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. సెర్ప్ఎఫ్.పి.ఓల నిర్మాణం, వాటి బలోపేతం, ప్రస్తుత స్థాయిని అంచనా వేసేందుకు ఒక ప్రత్యేక 'టూల్' అభివద్ధిపై చర్చించారు. 'ఒక ఎఫ్.పి.ఓ ఒక ఉత్పత్తి' విధానంలో భాగంగా వాల్యూ చైన్ అభివద్ధి, ఎఫ్.పి.ఓల స్థాయిలో చేపడుతున్న వివిధ జీవనోపాధి కార్యక్రమాలపై కూలంకషంగా చర్చించారు. ప్రతీ నెల, సంవత్సర కాలానికి స్పష్టమైన రోడ్ మ్యాప్, జీవనోపాధి ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. విజయవంతమైన ఎఫ్.పి.ఓల కేస్ స్టడీలను వీడియో డాక్యుమెంటరీలుగా రూపొందించాలని సూచించారు. ఎన్.జి.ఓల పురోగతిని సమీక్షించడానికి ఒకే రకమైన ఫార్మాట్‌ను రూపొందించాలని, అలాగే ఎన్.జి.ఓ భాగస్వాములు సంబంధిత జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్లతో (పిడిలతో) సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో సెర్ప్ కార్యదర్శి వాకాటి కరుణ, డిప్యూటీ సి.ఇ.ఓ శ్రీరాములు నాయుడు, హైపర్ ఇంటర్నేషనల్, బ్రెడ్స్, కాల్గుడి, డిజిటల్ గ్రీన్, వాసన్, విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు, సెర్ప్ అధికారులు పాల్గొన్నారు.

## 'ఏఐ4 ఏపీ పోలీస్'తో నూతన ప్రాజెక్ట్

-మొదటిపేజీ తరువాయి

డేటా సేకరణ, నిందితులకు శిక్ష పడేందుకు నేరపరిశోధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏఐ ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు. డిజిటల్ పోలీసింగ్ అమలు చేసి ప్రజలకు ఉత్తమ సేవలందించవచ్చని డీజీపీ తెలిపారు. పోలీసు రంగంలో ఏఐని వినియోగించి ఎలాంటి లోపాల్లేకుండా విధులు కొనసాగించవచ్చన్నారు. పోలీసింగ్‌లో కృత్రిమ మేధ వినియోగాన్ని మరింత విస్తృతం చేసేందుకు వీలుగా 'ఏఐ4 ఏపీ పోలీస్' పేరిట రాష్ట్రంలోని చిత్తూరు, గుంటూరు, అన్నమయ్య జిల్లాల్లో ప్రయోగాత్మక ప్రాజెక్టుల అమలును డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా బుధవారం ప్రారంభించారు. పిటిషన్ ఏఐ, డిజిటల్ ఎవిడెన్స్ ఏఐ, కాగ్నెటివ్‌నెట్ ఏఐ, ఇన్వెస్టిగేషన్ కో-పైలట్, డాక్స్ 2 డేటా, సోషల్ ఇంటెలిజెన్స్ ఏఐ, న్యూస్ 360 ఏఐ, ఏఐ ఫౌండేషన్ పేరిట మొత్తం 8 రకాల ఏఐ టూల్స్‌ను ఈ మూడు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా వినియోగించనున్నారు. ఇవి ఫిర్యాదుల స్వీకరణ, వాటి పరిష్కారం, డిజిటల్ సాక్ష్యాల విశ్లేషణ, ఆధార సహిత దర్యాప్తు, దర్యాప్తు అధికారికి సాంకేతిక సహకారం, సామాజిక మాధ్యమాలపై నిఘా తదితర అంశాలకూ ఉపయోగపడనున్నాయి.

**ఆరు నెలల్లో అన్ని జిల్లాల్లో అమలు**

గతేడాది జూన్‌లో 'ఏఐ4 ఏపీ పోలీస్' పేరిట హ్యాకథాన్ నిర్వహించి అందులో భాగంగా రాష్ట్రంలో అమలు చేసేందుకు అనువుగా ఉన్న పలు ఏఐ టూల్స్‌ను గుర్తించారు. వాటిని మరింత అభివృద్ధి పరిచి ఇప్పుడు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంకేతికత అమల్లో ఏపీ పోలీసులు ఎప్పుడూ ముందున్నారని, ఆరు నెలల్లో అన్ని జిల్లాల్లో దీన్ని అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సాంకేతిక సేవల విభాగం ఐజీ సీహెచ్.శ్రీకాంత్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

**ఎనిమిది మాడ్యూల్స్‌తో :**

'ఏఐ4 ఏపీ పోలీస్' ప్రాజెక్టులో ఎనిమిది మాడ్యూల్స్ కీలకం కానున్నాయి.

ప్రజల నుంచి వచ్చిన పిటిషన్లపై అధికారులు సమీక్ష చేసినప్పుడు పిటిషన్ ఏఐని వినియోగిస్తారు. దీనివల్ల సమీక్ష సమయం 30-45 నిమిషాల నుంచి 5-10కి తగ్గుతుంది.

టెలికాం ఆపరేటర్లు, బ్యాంకులు, పేమెంట్ గేట్‌వేలకు నోటీసుల జారీ, వాటి ట్రాకింగ్‌ను ఆటోమేషన్ చేసేందుకు డిజిటల్ ఎవిడెన్స్ ఏఐని వినియోగిస్తారు.

కాగ్నెటివ్‌నెట్ ఏఐ అనేది కాల్ డేటాలను, బ్యాంకు స్టేట్‌మెంట్లను ఎనలైజ్ చేసి, ఆ వివరాలను దర్యాప్తు అధికారులకు తెలియజేస్తుంది.

ఇన్వెస్టిగేషన్ కో-పైలట్ అనే మాడ్యూల్ బీఎన్ఎస్, పోక్సో, ఐటీ యాక్ట్‌లకు సంబంధించి సెక్షన్లను సూచిస్తుంది. కేస్ డైరీలను వాలిడేట్ చేస్తుంది.

పేపర్ ఆధారిత పర్సనల్ రికార్డులను ఏఐ పవర్డ్ ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నైజ్ చేసి డిజిటల్ నాలెడ్జ్ బేస్‌గా మార్చేందుకు డాక్స్ 2 డేటా అనే మాడ్యూల్ సహకరిస్తుంది.

నాయిసీ వాట్సప్ గ్రూప్ చాటర్‌లపై చర్య తీసుకోదగిన ఇంటెలిజెన్స్‌గా మార్చేందుకు సోషల్ ఇంటెలిజెన్స్ ఏఐ మాడ్యూల్ ఉపకరిస్తుంది.

రాష్ట్ర స్థాయి, జిల్లాల్లో అన్ని పత్రికల్లో వచ్చే వార్తలను ట్రాక్ చేసేందుకు న్యూస్360 ఏఐ మాడ్యూల్‌ని వినియోగిస్తారు. ఇది వార్తలను అనువదించి, సమ్మరైజ్ చేస్తుంది.

ఏఐ ఫౌండేషన్ అనే మాడ్యుల్ డేటా సెక్యూరిటీని, కన్సిస్టెంట్ అవుట్‌పుట్స్‌ను నిర్ధారిస్తుంది.


# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది





**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీ లక్ష్మీనరసింహస్వామి పార్వేట మహోత్సవాల సందర్భంగా 33 గ్రామాలు 32 రోజులపాటుగా తిరుగుతూ తన వివాహానికి రావాలంటూ పిలిచే కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది స్వామివారికి వస్త్రాలను, కానుకలను అందజేసీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, ఎంపీపీ రాఘవేంద్ర రెడ్డి, ఏవో రామసుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

## కోవెలకుంట్ల లో పారిశుధ్య పనులు



**కోవెలకుంట్ల పిబ్రవరి =5 ప్రజా జ్యోతి :** గ్రామపంచాయితి ఆద్వర్యంలో ఈరోజుకోవెలకుట్ల పట్టణంలోని అంకాలమ్మ టర్నింగ్ దగ్గర ఉన్న మోరీ కాలువలోని పూడిక తీసి మురుగును తొలగించడంతోపాటు బ్లచింగ్ పొడి పచికారి చెశారు

## బాలుడిపై కుక్కల దాడి



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో వీధి కుక్కలు మరోసారి రెచ్చిపోయాయి. అభం శుభం ఎరుగని ఒక చిన్నారి సైకిల్ తొక్కుతుండగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. స్థానిక తోమ్మంద్రు వీధి, మాజీ ఎమ్మెల్యే గంగుల ఇంటి సమీపంలో దస్తానంద, రజియా దంపతుల కుమారుడైన దివికేశ్ (6) అనే చిన్నారి పై పాశవికంగా దాడి చేశాయి. బాలుడి రోదనలు వినిస్థానికులు వెంటనే కుక్క బారి నుండి పిల్లవాడిని కాపాడి స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనితో ఆళ్లగడ్డలో మరోసారి ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

## P4 పూర్తి పేదరికం నిర్మూలనలో కూనవరం టీడీపీ ముందడుగు

### ఐదు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకున్న గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి



**కూనవరం, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన P4 -- పూర్తి పేదరికం నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పోలవరం జిల్లా కూనవరం మండలం కూనవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి ఐదు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆ కుటుంబాలకు విద్య, వైద్యం, మానసిక ప్రోత్సాహం (మోటివేషన్), కుటుంబ సభ్యుల నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) వంటి అంశాల్లో సంపూర్ణ సహకారం అందించనున్నట్లు తెలిపారు. దత్తత తీసుకున్న కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా నిరంతరం మార్గనిర్దేశం చేస్తామని ఆయన పేర్కొన్నారు. కూనవరం మండలం డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫ్యామిలీ అడాప్షన్ సపోర్టు కింద P4 సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు, పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పా4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కూనవరం టీడీపీ శ్రేణులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని నాయకులు తెలిపారు.

## బీజేపీ నాలుగు మండలాల సదస్సును జయప్రదం చేయాలి



**కూనవరం, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాజ్ రావు ఈ నెల 7న (శనివారం) నాడు నాలుగు మండలాల పర్యటన నిమిత్తం చింతూరుకు రానున్నారని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా చింతూరులో బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులతో సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సుకు చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ప్రజాసంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని బీజేపీ సీనియర్ నాయకులు పాయం వెంకయ్య, నోముల రామారావు, కారం ధరయ్య, ఉయిక రత్తయ్య, కరక పవన్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన ఆళ్లగడ్డ క్రీడాకారులు



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి న్యూస్ :** ఈ నెల 05 వ తేది నుంచి 07 వ తేది వరకు చిత్తూరులో జరిగేటువంటి రాష్ట్రస్థాయి రీజనింగ్ పోటీలకు ఆళ్లగడ్డ శ్రీ సోముల రమణారెడ్డి ఆర్ఆర్ అకాడమీ క్రీడాకారులు అండర్ 15 విభాగంలో ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు డి కార్తీక్ నాయక్ బి మహీధర్ జి దీపక్, ఎం శ్రీ ఆదిత్య ,అలాగే విశ్వశాంతి హై స్కూల్ మహేంద్ర కృష్ణ , డి నాగ శాలిని అండర్ 17 విభాగంలో ఎం వివేకానంద ఎంపిక అయిన క్రీడాకారులకు ఆళ్లగడ్డ ప్రముఖ న్యాయవాది శ్రీ సుబ్బారెడ్డి , అడ్వకేట్ రమాదేవి క్రీడాకారుల ను అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో పాల్గొని అక్కడ మంచి ప్రతిభ కనబరిచి పథకాలతో తిరిగి రావాలి అని తెలుపుతూ క్రీడల్లో సాధించే సర్టిఫికెట్స్ విద్యా ఉద్యోగాలలో చాలా మంచి అవకాశాలు ఉన్నాయని గత కొద్ది రోజుల క్రితం కొందరు గ్రూప్ 2 ఉద్యోగాలలో కూడా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించారు. కావున మంచిగా క్రీడలలో శిక్షణ తీసుకొని ఆళ్లగడ్డకు మీ తల్లిదండ్రులకు మంచి పే రు తీసుకురావాలని సుజాత అన్నారు. ఈ సందర్భంగా లాయర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో వివిధ కళలకు పుట్టినిల్లు శిల్పకళలో దేశ స్థాయిలో ఏ విధంగా పేరు ప్రఖ్యాతలు ఉన్నాయో దానికి దీటుగా ఆర్ ఆర్ అకాడమీ వారు క్రికెట్ , హ్యాండ్ బాల్, ఫుట్బాల్ రెజ్లింగ్, అథ్లెటిక్స్ క్రీడలలో రాష్ట్రస్థాయి ,జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడం జరిగింది అని భవిష్యత్తులో ఆళ్లగడ్డ నుండి భారతదేశానికి ప్రాతినిధ్య వహించాలి అని దానికి తగ్గట్టుగా క్రీడాకారులు శిక్షణ తీసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కోచ్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఆర్ ఆర్ అకాడమీ నుండి 25 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి జాతీయస్థాయి క్రీడలలో పాల్గొనడం జరిగినది అని నిరంతర సాధనతో అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఆళ్లగడ్డ నుండి ప్రాతినిధ్యం వహించే విధంగా ఆర్ఆర్ అకాడమీ నిర్వాహకులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్వీఎన్ హరి ప్రసాద్ రెడ్డి , డాక్టర్ బివి రామ సుబ్రహ్మణ్యం డాక్టర్ సుజాత క్రీడాకారులకు ప్రోత్సాహకంఅందిస్తున్నారు అని కోచ్ సుబ్బరాయుడు అన్నారు సీనియర్ క్రీడాకారుడు ,ఏపీ ఎస్ పి సదా వెంకట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు

### 'సిటీ స్టైల్ జిమ్' వేదికగా క్రీడాకారుల ఎంపిక

### జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వి.రామిరెడ్డి ప్రకటన



**ఎటపాక, ఫిబ్రవరి 05 ( ప్రజాజ్యోతి ):** గ్రామీణ స్థాయి క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్లో భాగంగా జిల్లాస్థాయి పవర్లిఫ్టింగ్ ఎంపిక పోటీలు ఈ నెల 10వ తేదీన భద్రాచలం పట్టణంలోని సిటీ స్టైల్ జిమ్ సెంటర్లో నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ఆన్లైన్లో నమోదు చేసుకున్న పవర్లిఫ్టింగ్ క్రీడాకారులు అందరూ ఈ జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి, ఎంపికై స్టేట్ లెవెల్ పవర్లిఫ్టింగ్ పోటీల్లో విజయం సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గౌరవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి ను 99665 88688, 96421 20130 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## కణితి మధును అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

### టిడిపి ఎటపాక మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు

### భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ సైతం అభినందన





**ఎటపాక, ఫిబ్రవరి 05 ( ప్రజాజ్యోతి ):** ఇటీవల తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీపురం గ్రామానికి చెందిన యువ నాయకుడు కణితి మధుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయనకు పార్టీ శ్రేణుల నుండి, ప్రజా ప్రతినిధుల నుండి విశేష స్పందన లభిస్తోంది. తెలంగాణ సరిహద్దు దుమ్ముగూడెం మండలం మారాయిగూడెంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతరలో గురువారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,భద్రాచలం గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కణితి మధు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మధును భుజం తట్టి అభినందిస్తూ, భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మొదటి నుండి ప్రజా సమస్యల పట్ల అలుపెరగని పోరాటం చేస్తున్న మధుకు, టీడీపీ కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల స్థానిక ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వడం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పెనుబల్లి సాయిబాబు, కదులూరి హరిబాబు, దుమ్ముగూడెం పార్టీ సీనియర్ నాయకులు అన్నెం సత్యనారాయణమూర్తి (సత్యాలు), ఉబ్బ వేణు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పండ్లు,బ్రెడ్లు పంపిణీ

### లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### హాస్పిటల్ సూపరిండెంట్ డా. లక్ష్మి ప్రసాద్





**రాయచోటి ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి టౌన్ వాస్తవ్యులు యతిన్ రెడ్డి రెండవ పుట్టినరోజు సందర్భంగా తండ్రి లయన్ యం.చెన్నకృష్ణ రెడ్డి ఆర్థిక సహాయంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న రోగులందరికీ పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాత లయన్ యం. చెన్నకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు నా కుమారుడు యం.యతిన్ రెడ్డి రెండవ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు నా వంతుగా పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని ,అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా క్లబ్ తరపున కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ లయన్ షేక్. మహమ్మద్,డా. కోటేశ్వరి,రాజు, హాస్పిటల్ నర్సులు తదితరులు పాల్గొన్నారు .

## బోజనంలో నాణ్యత లోపిస్తె చర్యలు






**కోవెలకుంట్ల పిబ్రవరి =5 (ప్రజా జ్యోతి) :** నంద్యాల జిల్లా ాజ ాు విజిలెన్స్ అండ్ కమిటీ సభ్యుడు భోధనం బాలనాగన్న ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని దొర్నిపాడు మండల లో అమ్మిరెడ్డి నగరం లో ఉన్న ఎస్సీ హాస్టల్ ను గురువారం తనిఖీ చేశారు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపుతున్న హాస్టల్లో పనితీరు పట్ల ఆయన హర్షం ప్రకటించారు అంతేకాకుండా బియ్యం ను మరియు సంబంధించిన పరికరాలను తోపాటు గ్యాస్ తదితర వాటిని తనిఖీ చేస్తూ అందులో భాగంగా బాత్రూంలను లెట్రీనుసక్రమంగా ఉన్నాయో లేవని పరిశీలించి వాటి శుభ్రంగా ఉండాలని హాస్టల్ వార్డెన్ రాముడు గారిని ఆదేశించారు. అనంతరం ఆయన హాస్టల్లో పిల్లల హాజరు పట్టిని తని ఖీచేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మినూ విశయంలోమిను పట్టికను పాటించాలన్నారు పేధ బడుగు బలహీన పిల్లలా కడుపు నింపాలన్నారు పిల్లలూ కడుపు నిండూతే వారు చదువుపై శర్ధ చూపుతారన్నారు బోజనజ విషయంలో పొరపాటు జరగకుండ చూడాల్సిన భాధ్యత వార్డెన్ గారిదే అన్నారు కార్యక్రమంలో ఆయనతోపాటు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రెడ్డిపల్లి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి

### రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు







**మదనపల్లె ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో విద్యుత్ మీటర్ రీడర్స్ దాదాపు నాలుగు వేల మంది వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ జనవరి 29 నుంచి ఫిబ్రవరి 4వరకు విజయవాడ ధర్నా చౌక్ లో ఆందోళన చేశారని, ఈనెల 9వ తేదీన విద్యుత్ అధికారులు రీడర్స్ యూనియన్ నాయకులతో జరిగే చర్చల్లో మీటర్ రీడర్స్ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు కోరారు. గురువారం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో జరిగిన మీటర్ రీడర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ విద్యుత్ మీటర్ రీడర్స్ కు పీస్ రేటు కాకుండా కనీస వేతనం 26వేలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మీటర్ రీడర్స్ అందరికీ సంస్థలో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూషిఫ్ట్ ఆపరేటర్స్ గా, పోల్ టు పోల్, ఫీల్డ్ అసిస్టెంట్స్ , కంప్యూటర్ ఆపరేటర్స్, వాచ్మెన్, అటెండర్, బ్రేక్ డౌన్, గ్యాంగ్ సిబ్బందిగా మీటర్ రీడర్స్ అందర్నీ నియమించాలని కోరారు. ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని యాజమాన్యం నిర్ణయించిన పనిదినాలు యధావిధిగా అమలు చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ భవష్యత్తులో మీటర్ రీడర్స్ ఆందోళనకు సీపీఐ సంపూర్ణ సంఘీభావం ఉంటుందని తెలిపారు. రీడర్స్ అందరూ ఐక్యంగా ఉండి సమస్యల సాధనకు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మ,మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు గంగులప్ప, ప్రశాంత్, గంగాధర, హరిప్రసాద్, చంద్రశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే మండల ఎంపీపీ ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తారు...!!

## మండల ప్రజలు ఓటర్లు ఎవరిని కోరుకుంటున్నారు...!!

## పలువురు ఓటర్ల అభిప్రాయం..!!

**జి.కొండూరు:( స్పెషల్ స్టోరీ:ఫిబ్రవరి 05,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** జి.కొండూరు మండలంలో మరొక రెండు నెలల్లో మండల ఎంపీపీ.... జడ్పిటిసి ఎన్నిలకు ఎన్నికల నోటిఫికేషన్ రానుంది.ఈ తరుణంలో మండల ప్రజలు ఓటర్లు తెలుగుదేశం పార్టీ నుండి అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఏ నాయకులు పోటీ చేస్తారు...? అనే చర్చలు జరుగుతున్నాయి. ఈసారి జి.కొండూరు మండల ఎంపీపీ పదవికి ఓసి రిజర్వేషన్ అయ్యే అవకాశం ఉంది...! ఈ తరుణంలో ఓసి వర్గం నుంచి తెలుగుదేశం పార్టీలో ఎవరు పోటీ చేస్తారు...? వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తారని...? నలుగురు ఉన్నచోట చర్చోప చర్చలుగా... ఉత్కంఠ భరితంగా చర్చలు జరుగుతున్నాయి. జి.కొండూరు మండల అభివృద్ధి చెందాలంటే.... పలువురు ఓటర్లు తెలుగుదేశం పార్టీ నుంచి నెల్లూరు లీలా శ్రీనివాసరావు పోటీ చేస్తే.... జి.కొండూరు మండల అభివృద్ధి జరుగుతుందని పలువురు ఓటర్లు భావిస్తున్నారు. నెల్లూరు లీలా శ్రీనివాసరావు తండ్రి నెల్లూరు వెంకటేశ్వరరావు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అలాగే చనమోలు వెంకట్రావు కి ముఖ్య అనుచరుడుగా ఉండేవాడు. ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేశారు. అలాంటి ప్రజా ఆధారణ కలిగిన నాయకుడి కుమారుడిగా నెల్లూరు లీలా శ్రీనివాసరావు ఉన్నారు. అలాగే ప్రస్తుతం లీలా శ్రీనివాసరావు సతీమణి కందులపాడు గ్రామ సర్పంచ్ గా కొనసాగుతున్నారు.గతంలో శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగినప్పుడు వసంత కు లీలా శ్రీనివాసరావు అత్యధిక సన్నిహితుడి గా ముఖ్య అనుచరుడిగా కొనసాగారు.రాజకీయ పరిణామాల రిత్యా వసంత వెంకటకృష్ణ ప్రసాదు తెలుగుదేశం పార్టీలోకి రావడంతోనే... వెంటనే లీలా శ్రీనివాసరావు కూడా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రజల శ్రేయస్సు కోరుకునే నాయకుడిగా మండల ప్రజల్లో లీలా శ్రీనివాసరావుకి మంచి పేరు ఉందని చెప్పవచ్చు. అందుకే పలువురు ఓటర్లు నెల్లూరు లీలా శ్రీనివాసరావు మండల ఎంపీపీ గా ఉంటే మండలం ఎంతో అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నారు. పార్టీ అధిష్టానం పోటీ చేయమని ఆదేశిస్తే లీలా శ్రీనివాసరావు పోటీ చేసే అవకాశాలు లేకపోలేదు...!! అలాగే మండలంలో కొంతమంది ఓటర్లు కవులూరు గ్రామానికి చెందిన గరిమెళ్ళ గోపాలరావు మండల ఎంపీపీగా పోటీ చేయాలని ఆశిస్తున్నారు.గరిమెళ్ళ గోపాలరావు 2008 సంవత్సరంలోనే రైల్వే ఉద్యోగం చేస్తూనే మధ్యలో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని తెలుగుదేశం పార్టీపై అభిమానంతో తెలుగుదేశంలో చేరారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు పార్టీలో కొనసాగుతూ... పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని చెప్పవచ్చు. పార్టీ కార్యక్రమాలకు పలు సేవా కార్యక్రమాలకు గరిమెళ్ళ సుమారు కోటి రూపాయలు దాకా ఖర్చు పెట్టారని అనడంలో అతియోశక్తి కాదు. అలాగే కొండపల్లి ఐడియా నుంచి కాలుష్య కోరల్లో ప్రజలు రైతులు పలు ఇబ్బందులు పడుతుంటే... కాలుష్య నియంత్రణకు రైతుతో... ప్రజలతో కలిసి పలు పోరాటాలు చేసిన నాయకుడిగా గరిమెళ్ళ కు మంచి గుర్తింపు ఉంది. గరిమెళ్ళ గోపాలరావు చేస్తున్న కార్యక్రమాలకు 2014 సంవత్సరంలో నారా లోకేష్ ప్రశంస పత్రాలను ఇచ్చి గరిమెళ్ళ గౌరవింపబడిన నాయకుడిగా ఉన్నారు. గరిమెళ్ళ గోపాలరావు ఇప్పటివరకు ఏ పదమని ఆశించని నాయకుడు. అలాంటి నాయకుడు ఎంపీపీగా పోటీ చేస్తే బాగుంటుందని పలువురు ఓటర్లు అభిప్రాయపడుతున్నారు.అలాగే మరి కొంతమంది ఓటర్లు జి.కొండూరు మండలం సమగ్ర అభివృద్ధి చెందలంటే లంక రామకృష్ణ పోటీ చేస్తే బాగుంటుందని భావిస్తున్నారు. లంకా రామకృష్ణ గతంలో జి. కొండూరు మండల పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. మండలంలో అందరితో పరిచయాలు ఉన్నాయి. ప్రతి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ.... అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటినుండి తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు. పార్టీ అధిష్టానం పోటీ చేయమని లంక రామకృష్ణకు ఆదేశాలు ఇస్తే,లంక రామకృష్ణ పోటీ చేసే అవకాశాలు లేకపోలేదు. అలాగే ప్రతిపక్షం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎంపీపీ ఎన్నికల్లో...... వెల్లటూరు గ్రామానికి చెందిన గుమ్మడపు రవీంద్ర రానాబాబు పోటీ చేస్తే గెలుపొందడం ఖాయమని పలువురు ఓటర్లు అభిప్రాయపడుతున్నారు. జనసేన పార్టీ ఓటు బ్యాంకు కూడా రాణా బాబుకి కలిసి వచ్చే అవకాశం ఉంది. రవీంద్ర రాణా బాబు తండ్రి మువ్వ నవకృష్ణ ప్రసాదు రెండుసార్లు వెల్లటూరు సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు.గ్రామంలో ఏ అవసరం వచ్చినా ప్రజలకు,పేదలకు తండ్రి....కొడుకులు అండదండగా నిలిచారని అనడంలో అతియోశక్తి కాదు. రవీంద్ర రాణా బాబు ఇప్పటివరకు ఒక సామాన్య కార్యకర్తగా కొనసాగుతూ వచ్చారు. పలు పదవులు వరించిన స్వీకరించలేదు. ప్రతి గ్రామపంచాయతీ ఎంపీటీసీ, జడ్పిటిసి అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల సమయాల్లో రాణా బాబు ప్రణాళిక బద్ధంగా




వ్యవహరిస్తూ.... అభ్యర్థుల గెలుపు కోసం ఈయన చేసే కృషి కీలకంగా చెప్పవచ్చు. మార్కెట్ యార్డ్ చైర్మన్ వెల్లటూరు రావడానికి కానీ, నూతన సహకార సొసైటీ భవనం నిర్మించడంలో కానీ, సహకార చైర్మన్ పదవి వెల్లటూరు రావటానికి కానీ, అలాగే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో కానీ,రాణా బాబు చేస్తున్న కృషి అభినందనీయం...!!! అలాగే మండలంలో పలువురు ఓటర్లు కోడూరు గ్రామానికి చెందిన పసుపులేటి రమేష్ ఎంపీపీగా పోటీచేస్తే... బాగుంటుందని భావిస్తున్నారు. పసుపులేటి రమేష్ మొదటి నుంచి వైకాపా పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారు. తన స్వంత ఖర్చులతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించాడు. అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాడు. ముక్కు సూటి మనిషిగా,మాస్ లీడర్ గా పసుపులేటి రమేష్ కి మండల ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఈయన పోటీలో ఉంటే జనసేన ఓట్ బ్యాంకు కూడా రమేష్ కి మరలే అవకాశం ఉంది. అలాగే మరి కొంతమంది ఓటర్లు చెవుటూరు గ్రామానికి చెందిన పుప్పాల సుబ్బారావు ఎంపీపీగా పోటీ చేస్తే... బాగుంటుందని భావిస్తున్నారు. పుప్పాల సుబ్బారావు సతీమణి ప్రస్తుతం చెవుటూరు సర్పంచ్ గా కొనసాగుతున్నారు.సుబ్బారావుకి మండల ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. ఎంపీపీగా సుబ్బారావు పోటీ చేస్తే... వైకాపా ఓటు బ్యాంకుతో పాటు జనసేన ఓటు బ్యాంకు కూడా ఇతను కూడా కలిసి వచ్చే అవకాశం ఉంది. ఈసారి ఎంపీపీగా పుప్పాల సుబ్బారావు పోటీ చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.ఏది...ఏమైనా ఎంపీపీ ఎన్నికల్లో... ఎవరు పోటీ చేస్తారో...?ఏ అభ్యర్థి గెలుస్తారో...?తెలియాలంటే కొన్ని రోజుల వరకు వేచి చూడాల్సిందే...!!

# కూనవరం సర్పంచ్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## చెక్ పవర్ రద్దుతో సరిపోదు

## నిధుల దుర్వినియోగంపై సీబీ,సీఐడీ విచారణ జరిపించి,పదవి నుంచి తొలగించాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్

**కూనవరం ,ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలంలోని కూనవరం మేజర్ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగాన్ని మొట్టమొదటిగా ఆదివాసి సంక్షేమ పరిషత్ (రిజి. నెం. 274/16) వెలుగులోకి తీసుకు వచ్చిందని, ఈ విషయమై స్థానిక ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందజేశామని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తెలిపారు.అయినప్పటికీ మొదట జరిగిన విచారణ లోపభూయిష్టంగా సాగడంతో, తమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి కార్యాలయాలకు ఫిర్యాదులు అందజేశామని ఆయన చెప్పారు. ఎట్టకేలకు అధికారులు కూనవరం పంచాయతీలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించి



నప్పటికీ, ఇంకా సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు.నిధుల దుర్వినియోగం కోటికి పైగా జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నందున, ఈ వ్యవహారంపై సీబీ,సీఐడీ ద్వారా లోతైన విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పెసా చట్టం మరియు భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ ప్రకారం గిరిజనులకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని గుర్తు చేశారు. ఒక నాన్-ట్రైబల్ సర్పంచ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడినప్పుడు, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాని దేనని అన్నారు.నిధుల దుర్వినియోగం రుజువైన నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 249 ప్రకారం జిల్లా కలెక్టర్ సదరు సర్పంచ్‌ను పదవి నుంచి తొలగించడంతో పాటు, భవిష్యత్ ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే నిధుల గోల్‌మాల్‌కు పాల్పడినందుకు భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్లు 316, 318, 336 కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కూడా కేసు నమోదు చేయాలని కోరారు.దుర్వినియోగం చేసిన మొత్తం నిధులను వడ్డీతో సహా రికవరీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో జరిగిన విచారణల్లోనూ అధికారుల చేతివాటాలు కొనసాగిన కారణంగానే ఈ వ్యవహారం నత్తనడకగా సాగిందని ఆయన ఆరోపించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం, సర్పంచ్‌కు మద్దతుగా ప్రెస్‌మీట్లు పెట్టి అవకతవకలు లేవని చెప్పిన రాజకీయ నాయకులు, తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై కేసులు పెడతామని బెదిరించిన వారు ఇప్పుడు ఏమంటారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వం ఈ నిధుల దుర్వినియోగాన్ని తీవ్రంగా పరిగణలోకి తీసుకోకపోతే, ఈ అంశాన్ని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు.

# వాహనాల స్పీడును నియంత్రించాలి

## ప్రయివేట్ =ుజ బస్సు లను, మరియు భారీ లారీల ను, ట్రిప్పర్ లను వాటి స్పీడ్ ను నియంత్రించాలి..

## రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు డిమాండ్.

**కోవెలకుంట్ల పిబ్రవరి=5 ప్రజా జ్యోతి :** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోయిలకుంట్ల నుండి నంద్యాల కు వెళ్తున్న ప్రయివేట్ =ుజ బస్సు ల డ్రైవర్ ల స్పీడ్ ను నియంత్రించాలి, అదే విధంగా వారి పైన ఒత్తిడి ని తగ్గించాలి. అని బందెల ఓబులేసు =ుజ, =వీ, మరియు =ూా, అధికారులు ని లిడిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఇటు కోయిలకుంట్ల నుండి నంద్యాలకు నంద్యాల నుండి కోయిలకుంట్ల తరచుగా కొన్ని వేల మంది ప్రయాణాలు చేస్తుంటారు అందులో భాగంగా కోయిలకుంట్ల నుండి నంద్యాలకు హైవే రోడ్డు పనులు జరుగుతా ఉండగా రోడ్డు మరమ్మత్తులు భాగంగా దుమ్ముకు ధూళికి వెలువడిన గుంతలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలా ఉండగా ఆర్టీసీ ప్రైవేటు బస్సుల డ్రైవర్లు మరియు భారీ లోడ్ తో లారీలు మితిమీరిన స్పీడుతో పోవడంతో గుంతలున్న ప్రదేశంలో కలవర్టు నిర్మిస్తున్న ప్రదేశంలో దుమ్ము ఎక్కువ ఉండడంతో బైకుల మీద వెళ్లేవాళ్లు ట్రాక్టర్లు లో, ఆటలలో, కూలి పనులకు నిమిత్తం వెళ్లేవాళ్లు ఆ యొక్క దుమ్ముకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా ఆర్టీసీ అధికారులు బస్సుల డ్రైవర్ల పైన సమయపాలన ఒత్తిడి కి గురి చేస్తూ ప్రయాణాన్ని కొనసాగించమని తక్కువ సమయానికి ఎక్కువ స్పీడుతో ప్రయాణం చేసే విధంగా జరుగుతుండడంతో చిన్నచిన్న ప్రమాదాలతో పాటు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందు ల కు, గురవుతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పనులు రోడ్డుకిరువైపులా పనులు జరుగుతుండడంతో భారీ భారీ వాహనాలు లారీలు అయితే, వీర విహారం చేస్తూ స్పీడ్ తో చక్కర్లు కొడుతూ అదేవిధంగా ఆర్టీసీ బస్సులు నిత్యం తిరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి సంబంధిత =ూా అధికారులు చొరవ తీసుకొని అటు ఆర్టీసీ =ుజ =వీ అధికారులు బస్సులను భారీ లోడ్ తో వున్న లారీల ను, నెమ్మదిగా వెళ్లడానికి తగు సూచనలు ఇవ్వవలసినదిగా, అనుమతి లేకుండా నడుపుతూన్న వాటి పైన చర్యలు తీసుకొని వాటిని గుర్తించి సీజ్ చేయాలనీ లిరాయలసీమ స్టూడెంట్ అసోసి యేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు డిమాండ్ చేశారు. అంతేకాకుండా కోయిలకుంట్ల నుండి నంద్యాల వరకు విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని పాఠశాల సమయానికి =ుజ బస్సులు ను నడపవలసిందిగా అధికారులను డిమాండ్ చేశారు. ముఖ్యంగా మహిళలకు ఫ్రీ బస్సు నేపథ్యంలో పురుషులకు చిన్న పిల్లలకు వికలాంగులకు వృద్ధులకు మెరుగైన సౌకర్యం బస్సులలో కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వీ=ూా టౌన్ ప్రెసిడెంట్ అరదేశీ రమేష్, =ూా నాయకులు సమీర్, జాఫర్, జగన్, వలి, శ్యాం,సద్దాం సుమంత్, ప్రదీప్ లు పాల్గొన్నారు



# అక్షర యజ్ఞానికి స్పందిస్తున్న అధికారులు.

## మాకొడికి పాఠశాల అభివృద్ధికై మేము సైతమంటూ ముందుకొచ్చిన మండల విద్యాశాఖ అధికారి - 2 వాణిదేవి.

## పాఠశాల అభివృద్ధికి తన వంతు సాయంగా రూ.10,000 విరాళం.




**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 5,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** ?శెట్టూరు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేవలం విధులు నిర్వహిస్తే సరిపోదని,సేవా దృక్పథం కూడా అవసరమని శెట్టూరు మండల విద్యాశాఖ అధికారిణి (ఎంఈఓ-2) శ్రీమతి వాణి దేవి నిరూపించారు.?మాకొడికి ఉన్నత పాఠశాల అభివృద్ధి పనుల కోసం ఆమె తన వంతు సహాయంగా రూ10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.ఈ మొత్తాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గారికి ఫోన్ పే ద్వారా గురువారం అందజేయడం జరిగింది.విద్యాధికారి సహాయం పట్ల ప్రశంసల జల్లు ?పాఠశాలలో మౌలిక వసతుల కల్పన లేదా విద్యార్థుల అవసరాల కోసం అధికారులు ఇలా స్వచ్ఛందంగా ముందుకు రావడం పట్ల స్థానికులు మరియు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు తమ వృత్తిపరమైన బాధ్యతలతో పాటు,పాఠశాలల బాగు కోసం ఇలాంటి ఆర్థిక సాయం అందించడం ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు,దాతలకు స్ఫూర్తిదాయకమని స్థానిక గ్రామస్తులు తమ ఆనందాన్ని వవ్యక్తపరిచారు.శ్రీమతి వాణిదేవి (ఎంఈఓ) మాకొడికి ఉన్నత పాఠశాలకి అందించిన సహాయం పపట్ శ్రీనివాసులు (ప్రధానోపాధ్యాయులు) ?ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఎం.ఇ.ఓ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ నిధులను పాఠశాలలోని అత్యవసర అభివృద్ధి పనులకు వినియోగిస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు




**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఫిబ్రవరి 5 :**నేటి బాలలే రేపటి పౌరులు సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత బాల బాలికలపై ఉందని ఇంటర్నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ డి.జి.సి.ఇ.ఓ.చైర్మన్ డాక్టర్ సిహెచ్ విజయ మోహన్ రావు అన్నారు.గురువారం నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఏలూరు జిల్లా ఆధ్వర్యంలో కుక్కునూరు మండలంలోని ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాల చీరవల్లి జడ్పీ హైస్కూల్ నందు,రాజీవ్ నగర్ జెడ్పి హై స్కూల్ నందు నో టు సే డ్రగ్స్ ,నో టు సే కరెప్షన్ అనే అంశాల మీద విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమమును జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రాంతాలవారీగా విద్యావంతులు ఆసక్తి కలిగినటువంటి యువకులు ఆయా శాఖల వారు సహకరించవలసినదిగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఏలూరు జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్ మాట్లాడుతూ,బాల్యం నుంచే విద్యార్థులు ఈ అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అందుకే ఇటువంటి కార్యక్రమాలను చేపట్టినట్టు తెలియజేశారు.ఈసందర్భంగా ఏలూరు జిల్లా జనరల్ సెక్రటరీ సుధాకర్ మాట్లాడుతూ,డ్రగ్స్ అలవాటు పడితే వచ్చే దుష్ప్రయోజనాల గురించి ఆయన విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కోఆర్డినేటర్ బయ్యని నాగేశ్వరరావు,ఏలూరు జిల్లా చీఫ్ అడ్వైజర్ మంత్రి గోపాలకృష్ణ,ఏలూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ బుడుగుల తరుణ్,మునగాల సాయి,కీసరి సాంబశివరావు రాజీవ్ నగర్ హెచ్ఎం,కుకునూరు బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మంగమ్మ,చీరవల్లి హై స్కూల్ హెచ్ఎం రాధ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు అక్షరాస్యతే పునాది

## -- జిల్లా కలెక్టర్



**బాపట్ల ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** డ్వాక్రా సంఘాల్లో ఉన్న ప్రతి మహిళ చదవడం, వ్రాయడం నేర్చుకోవడం ద్వారా వ్యక్తిగతంగా ఎదగడమే కాకుండా కుటుంబం, సమాజం ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. మహిళలకు చదువే నిజమైన వజ్రాయుధమని ఆయన స్పష్టం చేశారు.గురువారం ఈతేరు గ్రామంలోని ఎంపీపీ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వయోజన విద్యా కేంద్రంలో నిర్వహించిన అక్షర ఆంధ్ర -- అందరికీ విద్య మనందరిదీ బాధ్యత కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు అక్షరాస్యులుగా మారడం అత్యంత అవసరమన్నారు. ప్రతి డ్వాక్రా సంఘంలోని మహిళలకు వలంటీర్ల ద్వారా చదువు నేర్పించాలని, అవసరమైన పుస్తకాలను ఇంటికే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళలు చదువుకుంటే వారి పిల్లల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరిగి జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. వయోజన విద్యా కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుని చదవడం, రాయడం నేర్చుకోవాలని మహిళలను కలెక్టర్ ప్రోత్సహించారు.కేంద్రంలో చదువుకుంటున్న మహిళలతో కలెక్టర్ స్నేహపూర్వకంగా మాట్లాడి వారి పురోగతిని తెలుసుకున్నారు. ఎప్పటి నుండి చదువుకుంటున్నారు, ఎన్ని రోజుల్లో అక్షరాలు నేర్చుకున్నారు, పిల్లల చదువు పరిస్థితి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో తాగునీటి సమస్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వల అవసరం ఉన్నట్లు వివరించారు. వీటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారతమ్మ, పీడీ డీఆర్‌డీఏ సింగయ్య, తహసీల్దార్ షేక్ సలీమా, డిప్యూటీ ఎంపీడీవో శ్రీరాములు, వయోజన విద్యాశాఖ అధికారులు మధుసూదన రెడ్డి, మనోరంజన్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# సీతాపురం జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక



**సీతాపురం, ఫిబ్రవరి 05 ( ప్రజాజ్యోతి ):**ఎటపాక మండల పరిధిలోని సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం (ఫేర్‌వెల్) గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పాఠశాల జీవితంలో ఎదురైన అనుభవాలు, తీపి జ్ఞాపకాలను విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అలాగే, పదో తరగతి విద్యార్థులు తమ జూనియర్లైన తొమ్మిదో తరగతి విద్యార్థులకు పరీక్షల సిద్ధత, క్రమశిక్షణ, లక్ష్యసాధనపై పలు సూచనలు చేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాబురావు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలిగా గుడిసె ఆది కృష్ణమ్మ**

**శుభాకాంక్షలు తెలిపిన మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవిందు గౌడ్**



**హోళగుంద, ఫిబ్రవరి 05, ప్రజా జ్యోతి న్యూస్ –** నిబద్ధత కలిగిన నాయకురాలు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసిన గుడిసె ఆది కృష్ణమ్మ కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలిగా నియమితులవడం హర్షణీయమని హోళగుంద మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవిందు గౌడ్ కొనియాడారు. గురువారం కర్నూలు జిల్లా కేంద్రంలోని ఎం.ఆర్.సి ఫంక్షన్ హాలులో జరిగిన కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ప్రమాణ స్వీకారోత్సవానికి టిడిపి ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవిందు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభ సందర్భంగా జిల్లాలో టిడిపి మరింత బలోపేతం కావాలని, ప్రజా సేవలో కొత్త అధ్యాయానికి ఇది నాంది కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ కన్వీనర్ వీరన్న గౌడ్, సీనియర్ నాయకులు దిడ్డి నాగప్ప, హుస్సేన్ పీరా, రామాంజిని, మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్,భీమలింగ తదితరులు పాల్గొన్నారు.

# సజ్జల రామకృష్ణ రెడ్డి గారిని కలిసిన.. మాజీ ఎమ్మెల్యే కదిరి



**కనిగిరి ఫిబ్రవరి 5 ప్రజాజ్యోతి :** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషనపై చంద్రబాబు ప్రభుత్వం వైఖరికి నిరసనగా గురువారం వైస్సార్సీపీ ఆధ్వర్యంలో చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు గారు పాల్గొన్నారు. మార్గమధ్యలో నందికొట్కూరు దగ్గర రాష్ట్ర రిజినల్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి గారిని కదిరి బాబురావు గారు మర్యాద పూర్వ కంగా కలిశారు.ఈ కార్యక్రమం లో స్కిల్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి,సియస్ పురం మండల వైసీపి అధ్యక్షుడు పాలగుల్ల మల్లికార్జున్ రెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి,ఆనికాలపల్లి ,ఉప్పలపాడు సర్పంచ్ లు చెరుకుపల్లి రాధాకృష్ణ రెడ్డి,వై ప్రవీణ్ కుమార్,వైసీపీ సీనియర్ నాయకుడు సిద్దు వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు .

# మేరీ నగర్‌లో సుబ్బరాయుడు హత్య కేసు: ఇద్దరు ముద్దాయిల అరెస్ట్



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి క్రైమ్ న్యూస్ ఫిబ్రవరి 05 :** చింతకొమ్మదిన్నె మండలంలోని మేరీ నగర్‌లో జరిగిన సుబ్బరాయుడు హత్య కేసులో పోలీసులు ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశారు.గత ఆదివారం రాత్రి మేరీ నగర్‌లో సుబ్బరాయుడు, ఈశ్వరయ్య మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అనంతరం ఈశ్వరయ్య తన అన్న పెంచలయ్య, కుమారుడు శంకర్‌లతో కలిసి కత్తి, రాడ్లు, కట్టెలు తీసుకొని సుబ్బరాయుడు ఇంటికి చేరుకున్నారు.ఈ సందర్భంగా చిన్న సుబ్బరాయుడిని రాడ్లు, కట్టెలతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. అలాగే పెద్ద సుబ్బరాయుడిని కత్తితో పొడిచి హత్య చేశారు. తీవ్ర గాయాల పాలైన సుబ్బరాయుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిన్న సాయంత్రం 3:20 గంటలకు ముద్దాయిలైన ఈశ్వరయ్య, అతని అన్న పెంచలయ్యలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు .చింతకొమ్మదిన్నె సబ్‌ఇన్‌స్పెక్టర్, శ్రీనువాసులు రెడ్డి ఇన్‌స్పెక్టర్ బాల మధిలేటి ల ఆధ్వర్యంలో నాలుగు రోజుల వ్యవధిలోనే పరారీలో ఉన్న ముద్దాయిలను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు

# హోళగుంద అభివృద్ధి పట్టని అధికారులు

**–మండల అధికారులు తీరు మార్చుకోని మండల అభివృద్ధికి పాటు పడాలి**

**– బిజెపి నాయకులు**



**హోళగుంద, ఫిబ్రవరి 05, ప్రజా జ్యోతి న్యూస్ –** అభివృద్ధిలో అత్యంత వెనుకబడిన హోళగుంద మండల అభివృద్ధి ప్రభుత్వ మండల అధికారులకు పట్టడం లేదని బిజెపి నాయకులు విమర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీతి అయోగ్ అస్పిరేషన్ బ్లాక్ లో ఎన్నికైన హోళగుంద మండలం అభివృద్ధి గురించి మండల అధికార యంత్రాంగం పట్టనట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. 2023 జనవరి 7న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభరించబడిన నీతి అయోగ్ అస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో ఎంపికైన హోళగుంద మండలంలో ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని అన్నారు. జిల్లాలో ఆస్పిరేషన్ బ్లాక్ లో ఎంపికైన చిప్పగిరి, మద్దికేర మండలాల అధికారులు మౌలిక సదుపాయాల కల్పనపై ఎప్పటికప్పుడు నివేదించడంతో ఇటీవలే చిప్పగిరి మండలానికి 1.5 కోట్లు, మద్దికేర మండలానికి 1.00 కోట్ల నిధులు నీతి అయోగ్ మంజూరు చేసిందని గుర్తు చేశారు. మండలంలో సరైన విద్య,వైద్యము,తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు లేవని అన్నారు.మండలంలోని 23 గ్రామాల్లో ఎక్కడ చూసినా పారిశుద్ధ్య లోపం కనబడుతుందనీ అసహనం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోనే అత్యధిక వెనుకబడిన మండలంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ఈ మండల సమస్యలను నీతి అయోగ్ దృష్టికి తీసుకెళ్లడంలో అధికార యంత్రాంగం విఫలమైందని మండిపడ్డారు.అదేవిధంగా బుధవారం నిర్వహించిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా నిర్వహించారని విమర్శించారు.ఈ కార్యక్రమం గురించి ప్రజా ప్రతినిధులకు గాని విలేకరుల గాని సమాచారం అందించకపోవడం హోళగుంద మండల అభివృద్ధిపై అధికారులు చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి హోళగుంద మండల అభివృద్ధికి పాటుపడాలని బిజెపి మండల కమిటీ తరఫున కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిదానంద, సింగిల్ విండో డైరెక్టర్ ఏ. ఈ.ఎన్ ప్రసాద్,మండల జనరల్ సెక్రెటరీ మహేష్, ఉలిగన్న, కాశీ విశ్వనాథ్ గౌడు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రకృతిపంటలు ఔషధంతో సమానం!.

**ప్రకృతిసేద్యం ప్రస్తుత పరిస్థితుల్లోఎంతో అవసరం!..**

**ప్రకృతివ్యవసాయరైతు తోడం రాజు!..**



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి) :** ప్రకృతి పంటలు ఔషధంతో సమానం,ప్రకృతిసేద్యం ప్రస్తుత పరిస్థితుల్లో,ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని,ప్రకృతి వ్యవసాయరైతు తోడం రాజు,సూచించారు.గురువారం ప్రజాజ్యోతి,రిపోర్టర్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి వివరాలుఅడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా!గిరిజనరైతు తోడం రాజు, మాట్లాడుతూ,ఏ.ఎస్.డి.ఎస్,సంస్థసహాకారం,సంస్థచైర్మన్ ఉండవల్లి గాంధీబాబు, ప్రోత్సాహం,ఈరోజునన్ను ప్రకృతి సేద్యం రైతుగా నిలబెట్టిందని సంతోషంవ్యక్తంచేశారు. గోమూత్రం, పశువులపెండ,కొన్నిరకాల కషాయాలు,భూమిలోని ఎర్ర పురుగులు,ప్రకృతి వ్యవసాయంలో కీలకంమని చెప్పారు. నీటిలభ్యత ఆధారంగా చదునైన భూమిలోనే కాకుండా!కొండ ప్రాంతంలోకూడా!అద్భుతాలు సృష్టించవచ్చని ఆయన తెలిపారు.తక్కువభూమిలో ఎక్కువలాభాలు వచ్చేవిధంగా! అంతర పంటలు సాగుచేస్తే ఫలితాలు రైతులకు ఆశాజనకంగా ఉంటాయని వివరించారు.వరరామచంద్రాపురం,మండలంలో సారవంతమైన భూములుఉన్నాయని,రైతులు ఆదిశగా!పంట మార్పులుచేస్తూ ప్రకృతిసేద్యంవైపు ఆకర్షిస్తే! అద్భుతమైన ఫలితాలు ప్రతిబింబించపడతాయని అన్నారు.ఎప్పుడూ ఒకేపంట వేయడంవల్ల,భూసారంతగ్గి పంట దిగుబడితగ్గే అవకాశంఉందని తెలిపారు.కూరకాయలు,వంకాయలు, టమాటా, కంది,మిర్చి,బెండా,కాళీఫ్లవర్,తదితర పంటలు పండించేందుకు ఈభూములు సహాకరిస్తున్నాయని వివరించారు. బైయో మందులు వాడకుండా ప్రకృతి సహజసిద్ధంగాపండిన పంటలు వాడితే మనిషి ఆయుస్సు,పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ కర్త సుభాష్ పాలేఖర్, చెప్పినమాటలు గుర్తు కొస్తున్నాయని ఆయనఅన్నారు. ప్రకృతిసేద్యం మనస్సు పెట్టి సిద్ధాంత పరంగా నిపుణుల పర్యవేక్షణలో చేస్తే ఊహించని ఫలితాలు ఉంటాయన్నారు.ఏ.ఎస్.డి.ఎస్,సంస్థలో నాప్రయాణం మొదలు పెట్టానని ఆసంస్థ ఆధ్వర్యంలో బీజంపడిందని నేడు వృక్షంగా ఎదిగి పదిమందికిచెప్పేస్థాయిలో నిలబెట్టిన ఏ.ఎస్.డి.ఎస్, సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.ఈఏడాది తొలుత పంట బాగా వచ్చిందని వివరించారు.ప్రస్తుతం శుభలగ్న రెడ్డి,తో కలిసి సాగులో మెలకువలు అలవర్చుకోవడం జరుగుతుందని చెప్పారు. చింతూరు డివిజన్ వ్యాప్తంగా100మంది సిబ్బంది ఉన్నారని,సాధికారిక వ్యవసాయ రంగంలో డివిజన్ లో సలహాలు సూచనలు చేస్తారని చెప్పారు. చివరిగా ఏంటంటే వ్యవసాయ శాఖ సూచనలు మట్టిఛాయలు పరీక్షలు సక్రమంగానిర్వహించి వ్యవసాయ సీజన్లో సూచనలు చేస్తే ఫలితాలు పెరిగే అవకాశాలు అన్నారు.

# పాలన దక్షత కలిగిన నాయకురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**టిడిపి జిల్లా అధ్యక్షురాలిగా గుడిసె ఆది కృష్ణమ్మ ప్రమాణ స్వీకారం**

**టిడిపి జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంతో పసుపు ప్రభంజనమై వెల్లివిరిసిన కర్నూలు**

**పసుపు తోరణాలతో ప్రజ్వరిల్లిన సభా ప్రాంగణం**

**ప్రమాణస్వీకారం ఉత్సవంలో పాల్గొన్న హోళగుంద మండల టీడీపీ నాయకులు**





**హోళగుంద, ఫిబ్రవరి 05, ప్రజా జ్యోతి న్యూస్ –** నూతనంగా ఎన్నుకోబడిన కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ ప్రతినిధుల ప్రమాణ స్వీకారోత్సవం జిల్లా కేంద్రంలోని యం.ఆర్.సి హాల్ నందు గురువారం నాడు అంగరంగా వైభవంగా జరిగింది.ఆలూరు టిడిపి ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు ప్రమాణ స్వీకారోత్సవానికి తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షులు చిప్పగిరి మీనాక్షి నాయుడు, హొళగుంద మండల సింగల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ తుంబళం తిప్పయ్య, మండల కార్యదర్శి రైస్ మిల్ మురళీధర్, మాజీ కన్వీనర్ కోనేరు దుర్గయ్య తదితరులు హాజరయ్యారు. కర్నూలు జిల్లా చరిత్రలోనే మొట్టమొదటి సారిగా జిల్లా అధ్యక్షురాలిగా పదవి బాధ్యతలను చేపట్టిన బీసీ ముద్దుబిడ్డ, కార్య దక్షిత నిష్పక్ష నాయకత్వానికి ప్రతిరూపమైన గుడిసె కృష్ణమ్మకు పుష్పగుచ్ఛాన్ని అందించి, ఘనంగా సన్మానించడం ద్వారా ప్రత్యేక శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ తెలుగుదేశం పార్టీకి అత్యంత విధేయత కలిగిన నాయకురాలిగా, ఎంతటి కష్టాలు ఎదురైనా కూడా పార్టీని అంటపెట్టుకొని,కార్యకర్తలకు మాతృమూర్తిగా నిలిచిన వారి ధైర్యం, నిరాపేక్షత మరియు నిష్పక్షపాత పాలనా ప్రతిభ తెలుగుదేశం పార్టీ జిల్లా నాయక వర్గానికి స్ఫూర్తిదాయకమన్నారు.ఎల్లవేళలా ఎటువంటి ప్రలోభాలు ఒత్తిళ్లకు తలొగ్గకుండా తెలుగుదేశం పార్టీలో అధిష్టాన ఆదేశాలే అంతిమ శాసనంగా శిరసావహిస్తూ, నమ్ముకున్న కార్యకర్తలకు కంటికి రెప్పగా కాపాడుకుంటున్న గుడిసె ఆదికృష్ణమ్మ కష్టానికి తగిన ప్రతిఫలం నేడు టిడిపి జిల్లా అధ్యక్షురాలి రూపంలో నిరూపితమైందన్నారు.అనంతరం నూతనంగా ఎన్నోకోబడ్డ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులను కూడా ప్రత్యేకంగా సన్మానించి పదవి స్వీకారోత్సవ శుభాకాంక్షలను తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ ప్రెసిడెంట్ కురువ మల్లికార్జున,ఎస్టీ నాయకులు ఎరుకుల తిప్పేష్,వాల్మీకి భీమేష్, యువ నాయకులు ఎల్లార్తి చిదానంద,మార్లమడికి యస్.యం.సి చైర్మన్ భాస్కర్,గోవిందు,గంగన్న,ఐ.టిడిపి నాగేంద్ర, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి గ్రామంలో శివాలయం పునరుద్ధరణ చర్యలకు తొలి అడుగు



**నందవరం ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని రాయచోటి గ్రామంలో ఉన్న సుమారు వెయ్యేళ్లకు పైగా ( పశ్చిమ చోళుల కాలం) చరిత్ర కలిగిన ఆలయ పునరుద్ధరణ కు ఎట్టకేలకు తొలి అడుగు పడింది. పురావస్తు శాఖ సహాయ సంచాలకులు స్వామి నాయక్ ఆదేశాల మేరకు టెక్నికల్ అసిస్టెంట్ మహేంద్ర నాయుడు, సైట్ ఇంజనీర్ జి.పి శ్రీనివాసులు గురువారం నాడు ఈ ఆలయాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ మహేంద్ర నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర పురావస్తు శాఖ పురాతన కలిగిన ఆలయాలను పునరుద్ధరణ చేసేందుకు చర్యలు తీసుకునేందుకు నిర్ణయం తీసుకుందని, ఇందులో భాగంగా రాయచోటి గ్రామంలోని పురాతన శివాలయాన్ని ఎంపిక చేయడం చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలను త్వరలో ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. పురాతన ఆలయాలను కాపాడుకోవడం మన బాధ్యత అని, శివాలయ పునరుద్ధరణకు అన్ని ఏర్పాట్లు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శివభక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాతావరణ మార్పు మరియు జీవ వైవిధ్యం పై జాతీయ సదస్సు



**చింతూరు ఫిబ్రవరి 5 ప్రజాజ్యోతి :** చింతూరు లోనిప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉచితార్ శిక్ష అభియాన్(పి యం – ఉష) ఆర్థిక సహకారంతో ఒకరోజు లి"జాతీయ సదస్సును" ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతంతో సదస్సును ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం అధ్యక్షత వహించి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ భావి తరాల కోసం ప్రకృతి సంపదను కాపాడుకోవాలని, జీవవైవిధ్య పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు భద్రత అని, పర్యావరణ సమతుల్యత, అడవులు,వన్యప్రాణుల సంరక్షణ వంటి లక్ష్యాలపై అవగాహన పెంపొందించేందుకు జీవ వైవిధ్యం పై జాతీయ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.చెన్నారావు మాట్లాడుతూ గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ ను నిర్వచిస్తూ పర్యావరణ అసమానతలకు మానవులు ప్రధాన కారణమనీ,దీని సమతుల్యతుకు చేయాలి అంటే మొక్కలను అధికంగా పెంచాలని కోరారు. రాజమండ్రి ప్రభుత్వ అటానమస్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఏ. శ్రీనివాసరావు, కర్నూలు రాయలసీమ యూనివర్సిటీ నుండి బోటనీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. వెంకటరత్నం, సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డా.డి.మాధవ్, చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. రమేష్ బాబు ముఖ్య వక్తలుగా విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవ వైవిధ్యం ఎదుర్కొంటున్న సవాళ్లను, వాతావరణ మార్పుల ప్రభావం, అడవులు – వన్యప్రాణుల సంరక్షణ, జీవావరణ సుస్థిర వినియోగం వంటి అంశాలను వివరించారు. అనంతరం ముఖ్య వక్తలను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శాలువ ఫ్లవర్ ప్లాంట్ లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**బాపట్ల ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో మహాశివరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆలయాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఆయన కీలక సూచనలు చేశారు.ఫిబ్రవరి 15న జిల్లాలోని అనేక ప్రాంతాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరగనున్నాయని, ముఖ్యంగా చిన్నగంజాం, అమృతలూరు మండలం గోవాడ, రేపల్లె పరిధిలోని అర్వపల్లి శైవక్షేత్రాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అదే సమయంలో అసెంబ్లీ సమావేశాలు, పల్నాడు జిల్లాలోని కోటప్పకొండ తిరునాళ్ల జరుగనున్న



నేపథ్యంలో పోలీస్ బలగాలను సమర్థంగా వినియోగించుకుని ముందస్తు ప్రణాళికతో బందోబస్తు నిర్వహించాలన్నారు.భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాల పరిసరాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ఆలయాల లోపల, వెలుపల సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ జరగాలన్నారు.రద్దీ ప్రాంతాల్లో డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహిస్తూ భద్రతా పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు.ప్రతి గ్రామానికి అడాప్షన్ కానిస్టేబుల్ విధానం అమలు చేసి ప్రజల నుండి సమాచారం సేకరించాలని, గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సెంట్రీ విధుల్లో ఉన్న సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, 112 అత్యవసర కాల్స్‌కు వెంటనే స్పందించాలని ఆదేశించారు.మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ, ఎస్‌బీ--2 ఇన్‌స్పెక్టర్ ఎం.రాంబాబు, సోషల్ మీడియా సెల్ ఇన్‌స్పెక్టర్ వి.సూర్యనారాయణ, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ కె.భుజంగరావు, పీజీఆర్‌ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ పి.ప్రభాకర్‌తో పాటు జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆడబిడ్డ నిధి ఏమైనట్టు బాబు

## – ఏపీ మహిళా సమాఖ్య (NFIW)

**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి ):** 2024 ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వానికి అధికారమే దాహంగా నోటికి వచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు ఇవ్వడం జరిగిందని అందులో ఆడబిడ్డ నిధి మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆడబిడ్డ నిధి హామీని విస్మరించడం చంద్రబాబుకు తగునా అనీ ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ,శ్రావణి, తెలిపారు. ఎమ్మిగనూరుకు 6 తేదీన చంద్రబాబు వస్తున్న సందర్భంగా సిపిఐ కార్యాలయంలో గురువారం రోజున మహిళా సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఏపీ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శియు ఈరమ్మ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపాలనే లక్ష్యంతో టిడిపి,జనసేన,బిజెపి కూటమి పేరుతో ప్రజలకు వచ్చి చంద్రబాబు నాయుడు ప్రజలకు అనేక అమలు చేయని హామీలు ఇవ్వడం జరిగిందని వారు గుర్తు




చేశారు. ప్రధానంగా మహిళలకు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయసు గల వారికి ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల 1500 రూపాయలు ఇస్తామని చెప్పి మహిళలతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్న ఇప్పటివరకు ఆడిబిడ్డ నిధి కింద ఎంతమంది మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇచ్చారో చంద్రబాబు నాయుడు చెప్పాలని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడును సూటిగా ప్రశ్నించారు.రాష్ట్రంలో 19 నుండి 59 సంవత్సరాల మధ్య గల మహిళలు 1.80 కోట్ల మంది ఉన్నారని వారికి నెలకి 1500 ప్రకారం అయితే ఒక మహిళకు ఏడాదికి 18000 అయితే,1.80 కోట్ల మందికి మహిళలకు ఏడాదికి 32.40 కోట్లు అవుతుందని ఇప్పటివరకు ఆడబిడ్డ నిధి పథకాన్నికి రెండు సంవత్సరాలు అమలు చేయకపోవడంతో 64,800 కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయని,ఇప్పటి వరకు ఏ మహిళకు ఇవ్వకుండా మహిళలను మోసం చేశారూ,అదేవిధంగా 2014 ఎన్నికల సందర్భంగా అధికారంలోకొస్తే మహిళలకు పసుపు కుంకుమ ఇస్తామని హామీ ఇచ్చి అప్పుడు కూడా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు మహిళలను మోసం చేయడంతో 2019 ఎన్నికలలో బాబు ప్రభుత్వాన్ని మహిళలు చీర గాజులు పెట్టి ఇంటికి సాగనంపడం జరిగిందని చంద్రబాబు నాయుడు గుర్తుంచుకోవాలని వారు తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా స్పందించి ఎమ్మిగనూరుకు వస్తున్న సందర్భంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలని లేని పక్షంలో 2029 ఎన్నికలలో మీ ప్రభుత్వాని మహిళలు ఇంటికి సాగనంపుతారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య కార్యకర్తలు వాణి, రేణుక, లక్ష్మీ, పద్మ ,భాగ్యలక్ష్మి, ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 2005 ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**–వ్యవసాయ కార్మిక సంఘం గర్జన**

**సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు**

**కేంద్ర నిధులు 90% నుంచి 60%కి కత్తిరింపు -- రాష్ట్రాలపై పెరిగిన భారం**

**ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెలో ఉపాధి హామీ కూలీలు, మహిళలు పాల్గొనాలని పిలుపు**

**ఫిబ్రవరి..5 ( ప్రజాజ్యోతి/ జీలుగుమిల్లి ) :** జీలుగుమిల్లి మండల కార్యాలయం వద్ద భారీ ధర్నా.. ఎంఆర్‌ఓకు వినతి పత్రం అందజేత.మహాత్మా గాంధీ పేరు తొలగించడం ప్రజాస్వామ్య విరుద్ధం.2025 కొత్త చట్టం పేదలపై కేంద్రం ప్రకటించిన బహిరంగ యుద్ధం.

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు. గ్రామీణ ప్రాంతం:** గ్రామీణ పేదల పనిహక్కును కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను నిరసిస్తూ, 2005 ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక ఎంఆర్‌ఓకు అందజేశారు.



**కార్పొరేట్ శక్తుల కోసమే చట్టాల మార్పు: కారం నాగ దుర్గ :** ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కారం నాగ దుర్గ మాట్లాడుతూ, దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని' రద్దు చేసి, దానిని 'విబిజి రామ్ జీ స్కీమ్'గా మార్చడం దారుణమన్నారు.మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 2025 ఉపాధి చట్టం గ్రామీణ పేదలు, మహిళలు మరియు నిరుద్యోగ యువతపై కేంద్రం ప్రకటించిన బహిరంగ యుద్ధం. కార్పొరేట్ లాభాల కోసం పేదల బతుకులను కేంద్రం బలిపెడుతోంది అని ఆయన మండిపడ్డారు.

**రాష్ట్రాలపైఅదనపుభారం:సీఐటీయూవిమర్శసీఐటీయూ :** మండల కార్యదర్శి మాట్లాడుతూ, ఉపాధి హామీ నిధుల్లో కేంద్రం తన వాటాను 90% నుండి 60%కి తగ్గించిందని, అదే సమయంలో రాష్ట్రాలపై భారాన్ని 10% నుండి 40%కి పెంచిందని ధ్వజమెత్తారు. చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా కేంద్రం తన నియంతృత్వ ధోరణిని ప్రదర్శిస్తోందని విమర్శించారు.

**ఏకమై పోరాడదాం: రైతు సంఘం పిలుపు :** రైతు సంఘం మండల కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య మాట్లాడుతూ, 2025 "నల్ల చట్టాన్ని" రద్దు చేసే వరకు విశ్రమించకూడదని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఉపాధి హామీని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె :** ఐద్వా మండల కార్యదర్శి నేలటూరి నిర్మల మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో ఉపాధి హామీ కూలీలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసన తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పాతచట్టాన్నే కొనసాగించాలి!..







## మండల కేంద్రంలో! సి.పి.ఎం,పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు కార్మికుల భారీ ధర్నా!..

**వి.ఆర్.పురంఫిబ్రవరి5(ప్రజాజ్యోతి):** ఉపాధి హామీపథకంలో కేంద్రప్రభుత్వం తీసుకువస్తున్ననిర్ణయాన్ని, మార్పులనునిరసిస్తూ,పాత చట్టాన్నే యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని రేఖపల్లిలో గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉపాధి హామీ కార్మికులు,ప్రజా సంఘాలనాయకులు భారీధర్నా నిర్వహిం చారు. ??అనంతరం సమస్యలతోకూడిన వినతిపత్రం, ఏ.పి. ఓ,ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సి.పి.ఎం,పార్టీ, నాయ కులు మాట్లాడుతూ!కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ అటెండెన్స్ విధానంవల్ల నెట్‌వర్క్ సమస్యలు తలెత్తికూలీలు నష్టపోతు న్నారని, పాతపద్ధతిలోనే మస్టర్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.?సంవత్సరానికి 100 రోజులు కాకుండా, పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు.? పెండిం గ్‌లోఉన్న వేతనాలన్నింటినీ వెంటనేవిడుదల చేయాలని, రోజువారీ కనీసవేతనం 600/-రూపాయలు చెల్లించాలని నినదించారు.పథకం సజావుగా సాగాలంటే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణనుబలోపేతం చేయా లన్నారు. "గ్రామీణ ప్రాంతా ల్లోపేదలకుఆధారంగా ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చేందుకు ప్రభుత్వం ప్రయత్ని స్తోంది.బడ్జెట్ కోతలు విధించ డంవల్ల పేదలుఉపాధి కోల్పో యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండలఅభివృద్ధి అధికారికి అందజేశారు.?ఈ కార్య క్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున కూలీలు,రైతు సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధు లు పాల్గొన్నారు. డిమాండ్లు నెరవేరకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరిం చారు. ఈ కార్యక్ర మం లో సి. పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సోయం చిన్న బాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,రైతు సంఘ నాయ కులు వడ్లది రమేష్, గిరిజనసం ఘం నాయకు లు కారం సుందరయ్య, పూనెం ప్రదీప్ కుమా ర్,ఆత్మకూరు కాం తారా వు, కుంజా కన్నయ్య,సోడి మల్లయ్య, చీరపు తాత బాబు రె డ్డి, కమ్మచిచ్చు సత్యనారాయణ, చిక్కాల రామారావు, గుండు పూడి. లక్ష్మణరావు,పిసా కమిటీ సభ్యులు సారా పాండు రాజు, సి.పి.ఎం,పార్టీ సీనియర్ నాయకులు వీర్ల నాగేశ్వ రరావు, నాయకులుకార్యకర్తలుఉపాధికూలీలుతదితరులుపాల్గొన్నారు.

# మైదుకూరు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కస్తూరబా విద్యార్థులకు కంటి అద్దాల పంపిణి




**ఫిబ్రవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మండల కేంద్రమైన చాపాడు కస్తూర్బా గాంధీ ఉన్నత పాఠశాలలో జాతీయ అంధత్వ నివారణ బాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సూచనల మేరకు చాపాడు మండల టిడిపి అధ్యక్షులు వైవి సుబ్బారెడ్డి అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు శివప్రసాద్ రెడ్డి, చంద్రమౌళి,తేజ, సుకన్య,లక్ష్మీదేవి,నేడు కేజీవీబీ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ చేశారు.అన్ని పాఠశాలలకు ప్రభుత్వం తరపున కంటి చూపు తక్కువ ఉన్న విద్యార్థులు విద్యార్థులకు కంటి అద్దాలు ప్రభుత్వ డాక్టర్లతో పరీక్షించి వారికి అద్దాలు ఇవ్వబడును అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి అక్బర్ సలీం, వైద్య సిబ్బంది నాయకుడు భాస్కర,బైపిరెడ్డి,కిరణ్, మస్తాన్,రవి మరియు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పొలానికి దారి విషయంలో వేధింపులు రైతు మనస్థాపానికి గుర్రై ఆత్మహత్యాయత్నం

## తిమ్మనచర్లలో దారి వివాదం... తీవ్ర ఉద్రిక్తత



**గుంతకల్లు ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** కసాపురం రోడ్డులోని బావిగడ్డ లింగాలు (గుంతకల్లు పట్టణం) అనే రైతు, తిమ్మనచర్ల గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 396–ఏలో 12 ఎకరా లు, 396–బిలో 9 ఎకరాల భూమిని సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ భూములకు తాతల కాలం నుంచి ఒక సంప్రదాయ దారి ఉండగా, అదే దారిలో సి.కే. బసప్ప, డోలు ఎర్రిస్వామి, డోలు శేఖర్‌ల పొలాల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. అయితే గత మూడు సంవత్సరాలుగా ఈ దారి విషయంలో వివాదం కొనసాగుతోందని, ట్రాక్టర్లు, లారీలు వెళ్లనివ్వమని, కేవలం ఎద్దుల బండికే దారి ఇస్తామని చెప్పడంతో పాటు వాహనాలు వెళ్లాలంటే డబ్బులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని బావిగడ్డ లింగాల కుమారుడు భాస్కర్ ఆరోపించారు. ప్రతిరోజూ పొలానికి వెళ్లే సమయంలో ఈ ముగ్గురు తరచూ గొడవలకు దిగుతూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. గురువారం కూడా పొలం పనుల నిమిత్తం బావిగడ్డ లింగాలు, ఆయన భార్య పొలానికి వెళుతుండగా మళ్లీ అదే దారి విషయంలో గొడవ జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైన బావిగడ్డ లింగాలు ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డారని సమాచారం. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను గుంతక ల్లు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. దారి సమస్యను అధికారులు, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖలు తక్షణమే పరిశీలించి న్యాయం చేయాల ని బాధిత కుటుంబం కోరుతోం ది. సంప్రదాయంగా వస్తున్న దారిపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని, రైతుకు రక్షణ కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.ఈ నెల 6 వ తేదీన ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, గ్రామసభ, రైతు పొలం ప్రదేశాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెలిప్యాడ్, గ్రామసభ, రైతు పొలం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ వేగవంతంగా పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభ నిర్వహించాల్సిన తీరును అధికారులకు వివరిస్తూ, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేదిక, స్టాల్స్ , గ్రీన్ రూమ్ ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. భద్రతా ఏర్పాట్ల లో ఎలాంటి లోపం ఉండకూడదన్నారు. సభకు హాజరైన రైతులకు తాగునీరు, భోజనం, స్నాక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రోడ్ల మరమ్మతుల పనులు సాయంత్రానికి పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవవైవిధ్య జాతీయ సదస్సు బ్రోచర్ ను విడుదల చేసిన ఉన్నత విద్యాశాఖ అధికారులు



**గుంతకల్లు ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మయ్య, రాజమండ్రిలో జరుగుతున్న రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ సంబంధిత స్వయం ప్రతిపత్తి కళాశాలల సదస్సులో, తమ కళాశాలలో ఈనెల 18,19 తేదీలలో జరుగబోవు జీవవైవిధ్య జాతీయ సదస్సు బ్రోచర్ ను, ఉన్నత విద్యాశాఖ అధికారులైన డాక్టర్ తులసి, ప్రాంతీయ విద్యా సంచాలకు లు డాక్టర్ కళావతి, డాక్టర్ జ్ఞానేశ్వర్, రాజమండ్రి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర సమక్షంలో విడుదల చేశారు. ఈ జాతీయ సదస్సు గురించి వారు మాట్లాడుతూ ఇందులో శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాల య ఆచార్యులు ప్రొఫెసర్ బి.రవిప్రసాద్ రావు, కర్నాటక ధారవాడ విశ్వవిద్యాలయం నుండి వృక్షశాస్త్రం ఆచార్య లు డా. కె.కొట్రేశ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, జంతు శాస్త్ర విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ యం.రాజశేఖర్ పాల్గొంటున్నట్లు తెలిపుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో జీవవైవి ధ్య పరిరక్షణ ఏ విధంగా చేపట్టాలనే అంశంపై నిపుణుల ఉపన్యాసాలు ఉంటాయని, కావున అధ్యాపకులు, మేధావులు విద్యార్థులు ఈ జాతీయ సదస్సులో పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ జీవవైవిధ్య పత్రిక విడుదల కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య తో పాటు, అనంతపురం ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్ లు డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ సత్యాలత, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

## వ్యవసాయ అటవీప్రాంతం: వాతావరణ పరిరక్షణ వ్యవసాయ జీవనోపాధి కార్యక్రమం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో శ్రీనివాస్ నాయుడు :** ఆగ్రోఫారెస్ట్రీ -- వాతావరణ పరిరక్షణ వ్యవసాయ జీవనోపాధి కార్యక్రమం కింద త్రైమాసికం 3 కార్యకలాపాలలో భాగంగా, కుదేరు మండలం కలగల్ల గ్రామంలో 05-02-2026న ప్లాంటేషన్ తర్వాత నిర్వహణ శిక్షణ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రీ నారాయణ స్వామి, సేట్రీస్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ కేశవ్ మరియు సేట్రీస్ టెక్నికల్ బృందం నుండి శ్రీ సాయి చరణ్ పాల్గొన్నారు. ఈ శిక్షణకు ఫీల్డ్ కోఆర్డినేటర్లు లావణ్య, విజయ్ మరియు హరి కూడా మద్దతు ఇచ్చారు.సెషన్ సమయంలో, సాంకేతిక బృందం ప్లాంటేషన్ తర్వాత నిర్వహణ, తెగుళ్ళు మరియు వ్యాధుల గుర్తింపు, పంట సంరక్షణ పద్ధతులు మరియు మొత్తం తోటల ఆరోగ్యంపై దృష్టి సారించడంపై ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించింది. ఈ భావనలను సరళమైన మరియు రైతు-స్నేహపూర్వక పద్ధతిలో వివరించడం జరిగింది, పాల్గొనేవారిలో మెరుగైన అవగాహనను నిర్ధారిస్తుంది.ఈ బృందం రైతులకు తిరిగి నాటడం పద్ధతులు, సకాలంలో ఇన్‌పుట్ మద్దతు మరియు నిరంతర సాంకేతిక సహాయం మరియు సమాచార భాగస్వామ్యం కోసం గ్రామ-స్థాయి సమన్వయం మరియు వాట్సాప్ సమూహాల ప్రాముఖ్యతపై కూడా దృష్టి సారించింది. ఈ శిక్షణకు 100 మంది కి పైగా రైతులు హాజరయ్యారు, మరియు సెషన్ ఇంటరాక్టివ్‌గా ఉంది, పంచుకున్న సమాచారం స్పష్టంగా మరియు ఉపయోగకరంగా ఉందని రైతులు వ్యక్తం చేశారు.

## ఈనెల 12న జరుగు సార్వత్రిక సమ్మె గోడ పత్రికలు విడుదల చేసిన ఐ ఎఫ్ టి యు




**గుంతకల్లు ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు ) ఆధ్వర్యంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం లో ఈనెల 12వ తారీకున దేశవ్యాప్తంగా కార్మిక సంఘా లు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకొని మరల 44 కార్మిక చట్టాలను పునరుద్ధ రించాలని, సమ్మెను విజయ వంతం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడపత్రికలను విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి,సురేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు పరచి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారు. వర్గాలకు, బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా తీసుకుని వస్తూ 50 కోట్ల మంది కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి లేబర్ కోడ్ లను తీసుకురావ డం జరుగుతున్నది. ఈ లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను సౌకర్యాలను నిర్వీర్యం చేస్తుం ది. దీనివలన యాజమాన్యం దయ దక్షిణాల మీద కార్మికుల హక్కులు ఆధారపడి ఉంటా యి అందువలనే లేబర్ కోడ్ల ను కార్మికులు తీవ్రంగా వ్యతిరే కించడం జరుగుతున్నది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను ఉపసంహ రించుకొని మరల 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో దశలవారీగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్, ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రామ్ దాస్, పిడిఎస్యు నియోజకవర్గ కార్యదర్శి వినోద్ కుమార్, కమిటీ సభ్యులు మధు, భరత్, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు భాష నారా యణ నెట్టప్ప చంద్ర గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు

**సీఎస్ఆర్ నిధులతో అవసరమైన సౌకర్యాల కల్పన.**

**పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.**

**వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయి గుర్తింపు.**

**సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.**



**ముత్తుకూరు, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** సర్వేపల్లి నియోజకవర్గం లోని వెంకటాచల మండలం సామాజిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. నేషనల్ హెల్త్ మిషన్ నుంచి 84.29 శాతం స్కోరుతో క్వాలిటీ సర్టిఫికేషన్ పొందింది. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి వైద్యాధికారులతో పాటు ఆస్పత్రి కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.సామాజిక ఆరోగ్య కేంద్రం జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందడం సంతోషంగా ఉందన్నారు.రాష్ట్రంలో రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఆ గుర్తింపు పొందితేవాటిలో వెంకటాచలం ఒకటి కావడం హర్షనీయమన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని వసతులతో నిర్మించినట్లు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎస్ఆర్ నిధులతో అవసరమైన వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సుమారు రూ.70 లక్షలతో కంప్యూటర్లు, జనరేటర్లు, ఏసీలు, ఆర్వో వాటర్ ప్లాంటు తదితర సౌకర్యాలు సమకూర్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలం బ్రహ్మదేవంలో రూ.20 కోట్లతో ఆస్పత్రి, నర్సింగ్ స్కూలు నిర్మాణానికి ఇటీవలే భూమిపూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో నెరవేరిన మేదర సామాజిక వర్గ చిరకాల వాంఛ

**- కమ్యూనిటీ హాల్ మంజూరు చేసిన ఎమ్మెల్యే కూన**

**- కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మండల నేతలు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో గల మేదర సామాజిక వర్గ చిరకాల వాంఛ ఎట్టకేలకు నెరవేరింది. ఎన్నో ఏళ్లుగా తమ సామాజిక వర్గానికి ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసుకోవాలన్న వారి ఆకాంక్ష రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ,ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో నెరవేరింది. ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు,మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , మండల.ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక , పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ మేదర వాసుల సమస్యను ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు స్థలాన్ని మంజూరు చేశారు. ఈ మేరకు మేదర వీధిలో గురువారం నాడు టీడీపీ మండల నేతలు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రవికుమార్ చొరవతో కమ్యూనిటీ హాల్ కు ప్రభుత్వ అనుమతులు లభించడంతో మేదర సామాజిక వర్గానికి శాశ్వత వేదిక లభించినట్లయిందన్నారు. వివాహాలు , శుభకార్యాలు , సామాజిక సమావేశాలు ఈ హాల్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా తమ కులానికి గుర్తింపు కల్పించి , చిరకాలంగా ఉన్న తమ సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే కూన రవికుమార్ కు ,మండల తెలుగుదేశం పార్టీ నేతలకు మేదర కులస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ. ఓ పొన్నాడ జగదీష్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు అనకాపల్లి శ్రీనివాస రావు , భాస్కర రావు , కాలేపు శ్రీనివాస రావు , దండా రవి, అనకాపల్లి చిన్న పాల్గొన్నారు.

## వందే మాతరం. !

**ప్రకృతి పీఠం ఆధ్వర్యంలో...2011 నుంచి ఈ రోజు 05/02/2026 వరకు ....మా తల్లి దండ్రుల ఆశీస్సులతో...**



**కోవెలకుంట్ల, ఫిబ్రవరి, 5( ప్రజా జ్యోతీ):** అభాగ్యులు... వృద్దులు, అనాధలు,వితంతువులు,వికలాంగులు, మానసిక రోగులకు 150 మందికి ఒక్కొక్కరికీ 100/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం నా పూర్వ జన్మ సుకృతం... ఇది నేను చేయలేను భగవంతుడు మాత్రమే చేస్తున్నాడు ఇది మాత్రం సత్యం.! లి ధన ంలి మనలను మంచి మార్గంలో పయనింప చేయదు...! డీలర్ పుల్లారెడ్డి జనవరి నుంచి ప్రతి నెల 1000/- రూపాయలు ప్రకృతి పీఠం నకు సహాయం చేయుటకు ఇవ్వడం ఎంతో ముదావహం... వారికి కృతజ్ఞతలు సుబ్బ లక్ష్మమ్మ,,పల్లె నరసింహా రెడ్డి, డీలర్ పుల్లారెడ్డి, రాములమ్మ, నరసింహులు పాల్గోన్నారు

## పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రాధాన్యం -- ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) గొప్ప భరోసాగా నిలుస్తోందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.గురువారం బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, నియోజకవర్గానికి చెందిన 73 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.30,60,124 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన బాధిత కుటుంబాలకు స్వయంగా చెక్కులు అందజేసి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాలు వైద్య ఖర్చులతో అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఉండేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా అర్హులకే ఈ సాయం అందేలా ప్రభుత్వం పారదర్శక విధానాలు అమలు చేస్తోందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఈ నిధి పెద్ద ఊరట కలిగిస్తోందని తెలిపారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ, క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ప్రత్యేక చొరవతో సహాయం అందేలా చేసిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలిగించిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఛలో పోతిరెడ్డిపాడు





## పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు తరలి వెళ్ళిన వైసీపీ నేతలు

**దువ్వూరు,ఫిబ్రవరి 05 ( ప్రజా జ్యోతి)** చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి కడప మరియు అన్నమయ్య జిల్లాల వైసీపీ నేతలు భారీగా తరలి వెళ్లారు. దీనిలో భాగంగా మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి నేతలందరికీ దువ్వూరు మండల కేంద్రంలోని సివివి కళ్యాణ మండపంలో టిఫిన్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కరువు పీడిత రాయలసీమ జిల్లాలకు తాగు మరియు సాగునీరు అందించడంలో ఎంతో కీలకమైన రాయలసీమ ఎత్తిపోతల పథకానికి నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టగా నేటి కూటమి ప్రభుత్వం తెలంగాణ ఒత్తిళ్లకు తలొగ్గి చరమగీతం పాడిందని,కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులతో రాయలసీమ ప్రజలలో అభద్రతా భావం నెలకొంది అని దీనికి సమాధానం చెప్పవలసిన కూటమినేతలు ఎదురుదాడికి దిగుతున్నారని, రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రజలకు చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాన్ని తెలియజేపడానికే ఈ చలో పోతిరెడ్డి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు చేపట్టకపోతే భవిష్యత్తులో రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రజలకు తాగునీరు సాగునీరు కరువు అవుతుందని తెలిపారు. అలాగే చంద్రబాబు నాయుడుతో ఉన్న సానిహిత్యం వల్ల రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని ఆపేశామని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చెప్పారని అన్నారు. దీనిని ఇప్పటివరకు చంద్రబాబు నాయుడు స్పందించలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ కడప జిల్లా అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష, ఆర్టీసీ మాజీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి,వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి,మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతనేని గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, దువ్వూరు ఎంపీపీ కాణాల జయచంద్ర రెడ్డి, వివి స్వామి,అన్నమయ్య మరియు కడప జిల్లాలకు చెందిన నియోజకవర్గ ఇన్చార్జిలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



**కోవెలకుంట్ల పిబ్రవరి =5 ప్రజా జ్యోతి :** బనగానపల్లె నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి గారి ఆధ్వర్యంలోచలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి తరలివెళ్లిన బనగానపల్లె నియోజకవర్గ రైతులు,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు రాయలసీమ ఎత్తిపోతల పథకం రాయల సీమ ప్రాంత ప్రజల వరంఅన్నారు3,850 కోట్ల రూపాయలతో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిన నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారుఅన్నారూ రాయలసీమ ఎత్తిపోతల పథకం ను అటకెక్కించిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వంకృష్ణా జలాల వాటా రాయలసీమ ప్రాంత ప్రజల హక్కు

మన హక్కు వాటాను మనం వినియోగించుకొందాంఅన్నారు రాయలసీమ కు జరుగుతున్న అన్యాయాన్ని అడిగే ధైర్యం లేదు రాయలసీమ కూటమి మంత్రులకు,ఎమ్మెల్యేలకు20 శాతం పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్న వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి

### వాహనాలు తనిఖీలు చేపట్టిన - ఎస్ఐ ధనుంజయుడు




**దువ్వూరు,ఫిబ్రవరి 05( ప్రజా జ్యోతి )** దువ్వూరు జాతీయ రహదారి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గురువారం ఎస్ఐ ధనుంజయుడు వాహనాల తనిఖీలు చేపట్టారు. పత్రాలు సరిగా లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడవాలని సూచించారు.హెల్మెట్తోపాటు వాహనానికి సంబంధించి అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు.హెల్మెట్ వినియోగించాల్సిన ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

### సిఐ గోపాలకృష్ణ



**చింతూరు ఫిబ్రవరి5 ప్రజా జ్యోతి :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ అన్నారు. సెల్ ఫోన్ లో డబ్బులు వస్తాయని అకౌంట్ నెంబరు, ఆధార్ కార్డు, ఓటీపీ నెంబర్ చెప్పాలని కొంతమంది సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాలోని డబ్బులను కొల్లగొడతారని వారి పట్ల అప్రమత్తంగా ఉండి, ఏమైనా జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే మహిళలపై జరుగుతున్న నేరాలపై ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని, భద్రతా నియమాలు తెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కుమ్మురు గ్రామ యువకులు, మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా బైనేని శ్రీనివాస రాజు జన్మదిన వేడుకలు



**గుంతకల్లు ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** బహుజన ఉద్యమనేత, బహుజన సమాజ్ పార్టీ రథసారథి జిల్లా మరియు గుంతకల్లు నియోజక వర్గం ఇంచార్జి బైనేని శ్రీనివాస రాజు 60 వ జన్మదిన వేడుకలు గురువారం గుంతకల్లులోని స్థానిక బి.యస్.పి కార్యాల యంలో నాయకులు, కార్యకర్త లు, మిత్రుల మధ్యలో ఘనం గా జరుపుకున్నారు.ఈ సందర్భంగా భారీకేక్ కట్ చేసి పంచిపెట్టారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గత ముప్పై ఏళ్ళుగా ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతం, బహుజన రాజ్యా ధికారమే తన లక్ష్యంగా పనిచే స్తూ బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి పాటుబడుతూ, తన జీవితాన్నే బహుజన సమాజానికి అంకితం చేసిన గొప్ప త్యాగమూర్తి బైనేని శ్రీనివాసరాజు ని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్ర మంలో నియోజకవర్గం ఉపాధ్యక్షులు యం.జామిని, పట్టణ అధ్యక్షులు బోయ రాధాక్రిష్ణా, ఇంచార్జి యం. జె. విల్సన్ బాబు, ఉపాధ్యక్షులు వి.సాజిదా బేగం, ప్రధాన కార్యదర్శి సిరిశెట్టి పరశు రామ్, కోశాధికారి వై. ఎర్రిస్వామి పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ఎం. ఆర్.పి. ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ బైనేని శ్రీనివాస రాజు కు శాలువా, దండతో సన్మానించి దళిత బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవల గూర్చి కొనియాడారు. బైనేని శ్రీనివాసరాజు ని సన్మానించిన వారిలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి షేక్ నబి రసూల్ , జిల్లా అధ్యక్షుడు షేక్ ఆలం నవాజ్, మునిసిపల్ లైటింగ్ భాష, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా కార్యదర్శి షేక్ బందే నవాజ్,నజీర్, బుడేల్ భాష, రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తగరం రామాంజనే యులు, నాయకులు జయ రాం, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్ టీసీ వరుణ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన పార్టీ గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త వాసగిరి మణికంఠ



**గుంతకల్లు ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** అహుడా పరిధిలో గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధికి పట్టణాలు మరియు గ్రామాల్లో మౌలిక వసతుల కొరకు గతంలో కోరిన పనులకు నిధులు కేటాయించా లని అహుడా చైర్మన్ టీసీ వరుణ్ ని జనసేన పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త వాసగిరి మణికంఠ మర్యాదపూర్వ కంగా కలిసి అహుడా పరిధిలో గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించారు. ముఖ్యంగా పంచాయతీలు, పట్టణాలా మౌలిక వసతులకు కొరకు గతంలో కోరిన పనులకు నిధులు కేటాయిం చాలని కోరారు. దీనికి అహుడా చైర్మన్ టి.సి వరుణ్ సానుకూలంగా స్పందించి కచ్చితంగా అభివృద్ధికి సహక రిస్తానని హామీ ఇచ్చారు అని ఆయన పేర్కొన్నారు. అనంతరం టి.సి వరుణ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

## చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని మాజీ ఎంపీ.రంగయ్య పిలుపు.

### రాయలసీమకు చంద్రబాబు తీరని అన్యాయం.

### తెలంగాణ సీఎం రేవంత్తో చీకటి ఒప్పందం.





**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 5,(ప్రజా జ్యోతి).:** నేడు పోతిరెడ్డిపాడు వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి తలారి రంగయ్య బయలుదేరి వెళ్లి పాల్గొనడం జరిగింది.అంతేకాక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చీకటి ఒప్పందం కుదుర్చుకుని,రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.ఈ కుట్రలను ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ,సీమ ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.అదే విధంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి,ఆ తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే సీమ ప్రాజెక్టులకు ప్రాధాన్యత దక్కిందని,నేడు కూటమి ప్రభుత్వం వాటిని అటకెక్కించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.మరియు రాయలసీమ ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తలారి రంగయ్య విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్,బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి,కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రంపల్లి కృష్ణమూర్తి,మున్సిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్ట మురళి,ఎనుములదొడ్డి సర్పంచ్ విజయ్ కుమార్,ఐటి విభాగం జిల్లా కార్యదర్శి నిజవల్లి బాబు నాయకులు,కార్యకర్తలు,భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## గ్రామాల అభివృద్ధికి కీలక అడుగు.

### 15 రోజుల్లో అడవిపాలెం--మేడపాడు

### రహదారి పూర్తి ఫిబ్రవరి చివరికల్లా రాకపోకలకు అనుమతి.

### సబ్ డివిజనల్ ఇంజనీర్(డి.ఈ) బి.వి.రమణ.



**పాలకొల్లు ఫిబ్రవరి 5 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పశ్చిమ గోదావరి జిల్లా ఎలమంచిలి మండలంలో గ్రామీణ ప్రజల దీర్ఘకాలిక రవాణా సమస్యకు పరిష్కారంగా చేపట్టిన అడవిపాలెం--మేడపాడు రహదారి అభివృద్ధి పనులు మరో 15 రోజుల్లో పూర్తవను న్నాయి.ఈ మేరకు ఆర్అండ్బి పాలకొల్లు సబ్ డివిజన్ డివిజనల్ ఇంజనీర్ బి.వి. రమణ స్పష్టంగా వెల్లడించారు.రూ. 5 కోట్ల భారీ నిధులతో చేపట్టిన ఈ రహదారి నిర్మాణంలో 1.65 కిలోమీటర్ల సిమెంట్ రహదారి, 3 కిలోమీటర్ల తారు రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పనులు పూర్తయ్యాక ఫిబ్రవరి నెలాఖరు నాటికే ప్రజలకు పూర్తిస్థాయిలో రాకపోకల అనుమతి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.నిర్మాణాల విషయంలో నాణ్యత ప్రమాణాల్లో ఎలాంటి రాజీ లేదని, ప్రతి దశను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పనులు నిర్వహిస్తున్నామని డీఈ రమణ తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, రైతులు, గ్రామీణ ప్రజలు నిర్భయంగా ప్రయాణించేందుకు అనువుగా రహదారి రూపకల్పన చేపట్టామని చెప్పారు.ఈ రహదారి పూర్తయితే అడవిపాలెం, మేడపాడు గ్రామాల మధ్య రాకపోకలు వేగవంతమై, వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు, విద్యా-వైద్య అవసరాలకు వెళ్లే ప్రజలకు గణనీయమైన మేలు చేకూరనుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## జాతియ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోని కొనసాగించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నా




**గుత్తి ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి న్యూస్:** సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి నిర్మల మాట్లాడుతూ జాతియ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోని కొనసాగించాలని కొత్తగా వచ్చిన విబి జిరాంజి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు గ్రామీణ పేదలకు పని హక్కును కల్పించిన గ్రామీణ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం ఈ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించింది గ్రామంలో అభివృద్ధికి తోడ్పడింది పురుషులతోపాటు మహిళలకు సమాన వేతనం ఇచ్చింది వికలాంగులకు పనులు కల్పించింది పని ప్రదేశాల్లో కనీస వసతులు ఏర్పాటు చేసింది శ్రమకు గౌరవాన్ని ఇచ్చింది వ్యవసాయ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి తోడ్పడింది ఇప్పుడు వచ్చిన విబి జిరాంజి చట్టం పేదలకు పని హక్కును కాల రాసిన కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ చట్టం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చందు సిపిఎం కార్యకర్తలు సావిత్రి రవి బాలగిరి నాగరత్నమ్మ నారాయణస్వామి శీను మారి పాల్గొన్నారు

## సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అవార్డు అందుకున్న కె. సునీల్,రఫీ అలాగే సీనియర్ జర్నలిస్టులు తన్నీరు శ్రీనివాస్ లకు సన్మానం

**గుత్తి ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి న్యూస్:** అనంతపురం జిల్లా గుత్తి మండలం వర్కింగ్ జర్నలిస్టులు.. ఆధ్వర్యంలో గుత్తి పట్టణానికి చెందిన రఫీ మరియు సునీల్ కు ఈ అవార్డు రావడం చాలా ఆనందదాయకమని సీనియర్ జర్నలిస్టులు అందరూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు

# గంజాయి ముఠా దాడిలో ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ సౌమ్య మృతి బాధాకరం

## గుంతకల్లులో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో నివాళి, నిరసన




**గుంతకల్లు ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** గంజాయి ముఠా దాడిలో ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ సౌమ్య మృతి బాధాకరమని గుంతకల్లు ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి, రంగమ్మ అన్నారు. గురువారం గుంతకల్లులో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో కానిస్టేబు ల్ సౌమ్య కి నివాళులర్పిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గుంతకల్లు ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి, రంగమ్మ మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రమాదకరంగా గంజాయి విష సంస్కృతి తయారైందని, ఈ ముఠాలు ఏకంగా మనుషుల ప్రాణాలు తీసేందుకు తెగబడుతు న్నార ని ఐద్వా నాయకులు ఆందోళ న వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లాలో గంజాయి ముఠా దాడిలో మరణించిన ఎక్సైజ్ కానిస్టేబు ల్ సౌమ్య మృతికి నివాళులు అర్పిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) గుంతకల్లు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు, విద్యార్థినిలు కలసి స్థానిక హంపిరెడ్డి భవన్ వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన చేయడం జరిగింది. ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య గంజాయి స్మగ్లర్ల దాడి లో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన, ఆందోళనకరమైన ఘటన అన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు గంజాయిని ఉక్కుపాదంతో నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని, గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవా ణాను అరికట్టడంలో ముందు వరుసలో నిలబడే ఎక్సైజ్ ఉద్యోగులకు, సరైన భద్రత రక్షణ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. గంజాయి మత్తు పదార్థాలను రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టకపోతే భవిష్యత్తులో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడ తామన్నారు. ఎక్సైజ్ కానిస్టేబుల్ సుగుణ మాట్లాడుతూ గంజాయి ముఠా దాడిలో తమ శాఖ ఉద్యోగి మరణించడం బాధాకరం అన్నారు. డ్రగ్స్ సమస్య కేవలం చట్ట సంరక్షణ శాఖల సమస్య కాదని, ఇది మొత్తం సమాజానికి సంబంధిం చిన సమస్య అన్నారు. డ్రగ్స్, గంజాయికు వ్యతిరేకంగా ప్రజలంతా కలిసి నిలబడిన ప్పుడే ఈ మాఫియాను అంతం చేయగలమన్నారు. గంజాయి కార్యకలాపాలపై సమాచారం తెలిసినప్పుడు మౌనం పాటిం చకుండా పోలీసులకు సమా చారం ఇవ్వాలని ప్రజలను కోరారు. కానిస్టేబుల్ సౌమ్య త్యాగం వృథా కాకూడదని డ్రగ్స్ నిర్మూలన ఉద్యమానికి ఆమె మరణం మరింత బలా న్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై వెంకటేష్ వారి బృందం మరియు. ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు సుగుణ, ఆదిలక్ష్మి, ప్రమీల, సాయి ప్రేమ, సరస్వ తి, జయమ్మ, శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు పాల్గొన్నారు.





కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం

ప్రజా జ్యోతి విలేఖరి: బి.ఎస్. వి ప్రసాద్

పల్లె నిద్ర కార్యక్రమం ఈరోజు అన్నవరం అడిషనల్ ఎస్సై లాలం ప్రసాద్ గారు శంఖవరం మండలం కొత్తంగి కొత్తూరులో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఆయన సైబర్ నేరాలపై అవగాహన ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన మరియు గంజాయి నిర్మూలన పై అవగాహన శాంతి భద్రతల సమస్యలపై అవగాహనను చేసినారు

## కూటమి హయంలో శరవేగంగా గ్రామాల అభివృద్ధి

**– పలు వీధుల్లో సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మండల నేతలు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ , ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ హయాంలో మండల అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. ఇందులో భాగంగా అలమండ పేట మంగళ కాలనీ , అఫీషియల్ కాలనీ లతో పాటు మేజర్ పంచాయతీ పరిధిలో పలు వీధులలో సీసీ రోడ్లు , డ్రైనేజీల ఏర్పాటుకు గురువారం నాడు పొందూరు మండల నేతలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కూన రవికుమార్ నాయకత్వంలో ఆమదాలవలస నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ పంచాయతీ లో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు , డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతూ ప్రతీ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ , అనకాపల్లి చిన్న ,మద్దిల శ్రీనివాస రావు , పి రామకృష్ణ ,పలువురు టిడిపి నేతలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అవార్డు అందుకున్న కె. సునీల్,రఫీ అలాగే సీనియర్ జర్నలిస్టులు తన్నీరు శ్రీనివాస్ లకు సన్మానం



**గుత్తి ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి న్యూస్:** అనంతపురం జిల్లా గుత్తి మండలం వర్కింగ్ జర్నలిస్టులు.. ఆధ్వర్యంలో గుత్తి పట్టణానికి చెందిన రఫీ మరియు సునీల్ కు ఈ అవార్డు రావడం చాలా ఆనందదాయకమని సీనియర్ జర్నలిస్టులు అందరూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు

## మహాశివరాత్రి పండుగ సందర్బంగా ఆలయ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ పానకాల రావు



**కనిగిరి ఫిబ్రవరి 5 ప్రజాజ్యోతి :** మార్కాపురం జిల్లా, సియస్ పురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానంలో ఈ నెల 15.02.2026 న జరగబోవు మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన మార్కాపురం జిల్లా ఇంచార్జ్ దేవాదాయ శాఖ సహాయ కమిషనరు ఎమ్,పానకాల రావు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రస్తుతము జరుగుచున్న పనులను పరిశీలించి భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ జి, శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ జీ.ఎ. సత్య నారాయణ, ఇన్స్పెక్టర్ చైతన్య, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొనారు.

## సాయిల్ హెల్త్ డెమో పథకం క్రింద రైతులకు ఎరువుల పంపిణీ.

**భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు!**




**ఫిబ్రవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని కె తిమ్మాపురం రైతు సేవా కేంద్రం లో భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా సాయిల్ హెల్త్ డెమోల క్రింద రైతులకు వేప పిండి,జింకు సల్ఫేట్,లను గ్రామ నాయకుడు బి. ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు మండల వ్యవ సాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 37 డెమోల క్రింద వచ్చిన వేప పిండి,జింకు సల్ఫేట్ 21%ప్యాకెట్లను రైతులకు ఉచితంగా అందించినట్లు తెలిపారు.రైతుల శ్రేయస్సే ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తోంది అన్నారు.రైతులు భూసార పరీక్షా ఫలితాలను అనుసరించి పంటలు సాగుచేసుకుని వాటికి అనుగుణంగా ఎరువులు వాడుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చును అన్నారు.రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచి భూమిలో సేంద్రియ కర్బనం శాతం ను పెంచాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు కె.సందీప్,మరియు రైతులు గోపాల్ రెడ్డి,రమేష్ రెడ్డి,తదితర రైతులు పాల్గొన్నారు.

## మైనర్స్ వాహనాలు నడపరాదని వన్ టౌన్ సిఐ కొండారెడ్డి కౌన్సిలింగ్



**ఫిబ్రవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పట్టణంలోని వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో వాహనాల తనిఖీలో భాగంగా గురువారం వన్ టౌన్ సిఐ టి.వి.కొండారెడ్డి వాహనాలు నడుపుతున్న మైనర్స్ ను స్టేషన్ కు తీసుకుని వచ్చి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు రోడ్లపై వాహనాలు నడిపి ఇతరులకు ఇబ్బంది కలిగించొద్దన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, రోడ్డు ప్రమాదాలు నివారించాలని సూచించారు.

## పన్నుల వసూళ్లపై మున్సిపల్ కమిషనర్ స్పెషల్ డ్రైవ్



**గుంతకల్లు ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘం ట్రావెల్స్ బంగ్లా ఏరియా నందు మున్సిపల్ టాక్స్ కలెక్షన్స్ పై మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మొండి బకాయిలను వసూలు చేయడం జరిగినది.ఈ కార్యక్ర మం లో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ జయరాం, డిఈ షబానా, డిఈ రవి ప్రకాష్ నాయుడు, డిఈ సుమ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎర్రి స్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు, హరికృష్ణ ఏఈ మరియు ప్రతాప్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## మాతృభూమి ఋణం తీర్చుకున్న కానిస్టేబుల్ ఖాసీం సాబ్.

**పుట్టిన ఊరికోసం,చదువుకున్న బడికోసం,తమ నెల జీతాన్ని విరాళంగా అందించిన ఖాసీం సాబ్.**

**అక్షర సేద్యానికి అండగా రూ.45,000/- ఆర్థిక సాయం.**

**ఖాసీం సాబ్ ను ప్రత్యేకంగా అభినందించిన పోలీస్ శాఖ ఉన్నతాధికారులు,గ్రామ ప్రజలు,పెద్దలు.**



**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 5,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు శెట్టూరు మండలం మాకొడికి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ ఖాసీం సాబ్ తాను పుట్టిన ఊరు, చదువుకున్న బడి బాగుండాలని ఆశిస్తూ,తన ఉదారతను చాటుకున్నారు చాలామంది ఉంటారు.సహజంగా ఎవరైనా పుట్టిన ఊరు,చదువుకున్న బడి బాగుండాలనే వారు చాలా మం ది ఉంటారు.కానీ ఆశను ఆచరణలో చూపిస్తూ,నేడు రాయదుర్గం పట్టణ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న.మాకొడికి గ్రామావాసి కానిస్టేబుల్ షేక్ ఖాసీం సాబ్ తన గ్రామంలోని ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు.తన కష్టార్జితమైన ఒక నెల పూర్తి జీతం మొత్తాన్నీ రూ.45,000/- రూపాయలను పాఠశాల అభివృద్ధి కమిటీకి విరాళంగా అందజేశడం జరిగింది.?ఖైదీల కంటే,విద్యార్థులే ముఖ్యం?శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం బిజీగా ఉండే ఖాసీం సాబ్,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మెరుగైన వసతులు అందాలన్న ఉద్దేశంతో ఈ విరాళం పప్రకటించారు.ఈ క్రమంలో ఖాసీం సాబ్ వివరిస్తూ నేను చదువుకున్న బడి నాకు జీవనోపాధిని ఇచ్చింది.ఇప్పుడు ఆ బడికి నా వంతు సహాయం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ సహాయం పట్ల గ్రామస్తుల హర్షన్ని వ్యక్తం చేస్తున్నారు.ఒక సామాన్య కానిస్టేబుల్ హోదాలో ఉంటూ,దాదాపు తన నెల జీతాన్నంతా బడి కోసం ధారపోయడం మాకొడికి గ్రామస్తులను ఆశ్చర్యానికి,ఆనందానికి గురిచేసింది.ఆయన చూపిన ఈ చొరవతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అభినందనల వెల్లువతో ఖాసీం సాబ్ పై అందరూ కూడా సంతోషాన్ని విరజిమ్ముతున్నారు.మరియు ఖాతాలో డబ్బులు వేసుకోవడం కంటే,పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు చేయడమే మిన్న అని నిరూపించిన ఖాసీం సాబ్ ను పోలీస్ శాఖ ఉన్నతాధికారులు మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈయన స్ఫూర్తితో మరికొందరు దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## గాలి ఫ్యాన్ పనులతో రహదారి దుస్థితి



**ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి (మైలవరం) :** దొడియం నుండి వద్దిరాలకు వెళ్లే రహదారి గాలి ఫ్యాన్ పనులకు సంబంధించిన సిమెంట్ కంకర మిక్సింగ్ మెషీన్ల రాకపోకల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నది. గతంలో ఈ రహదారి సమస్యపై పేపర్లో వార్త వచ్చినప్పటికీ ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భారీ మిక్సింగ్ వాహనాల రాకపోకలతో రోడ్డు పై రాళ్లు విడిపోవడం, దుమ్ము ఎక్కువగా ఎగసిపడడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ప్రమాదం ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు.సింగిల్ రహదారి కావడంతో భారీ వాహనాలు వెళ్లే సమయంలో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు ప్రమాదం మరింత పెరిగింది. వెంటనే రహదారి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేస్తున్నారూ

# ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నూతన పైప్ లైన్స్ వేయాలి

- కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ డిమాండ్

మురుగునీటి వల్ల ప్రజలు అనారోగ్య పాలై ప్రాణాలు కోల్పోతే ఎవరిది బాధ్యత

కాంగ్రేస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో ధర్నా.. సంగీభావం తెలిపిన కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మి దేవి!

పెద్ద ఎత్తున పాల్గొన్న స్థానిక ప్రజలు!



**ఫిబ్రవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలోని కోనేటి కాల్వ వీధి కూడలిలో తాగునీటి సమస్యపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష ఆధ్వర్యంలో నేడు ధర్నా నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ, పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిస్థితి మారిందని ఇర్ఫాన్ భాష విమర్శించారు.రెండో మైసూర్‌గా పేరుపొందిన ప్రొద్దుటూరు ప్రజలకు మాత్రం శుద్ధమైన తాగునీరు అందక, మురికి నీరు తాగాల్సిన దుస్థితి ఏర్పడింది అని అన్నారు. అవార్డులు అందుకోవడంలో ముందున్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీ, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో మాత్రం చివరి స్థానంలో నిలుస్తోంది అని తీవ్రంగా విమర్శించారు. ప్రొద్దుటూరు పట్టణంలో తాగునీటి సమస్య ఎన్నేళ్లుగా కొనసాగుతున్నా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు. పట్టణంలో దశాబ్దాల క్రితం వేసిన వాటర్ పైప్‌లైన్‌లు తమ జీవితకాలం పూర్తయ్యినా ఇప్పటికీ మార్పులు చేయలేదని తెలిపారు.పాత పైప్‌లైన్‌లు పూర్తిగా తుక్కు పట్టి, కాల్వల నీరు పైపుల్లోకి చేరడంతో ప్రజలకు కలుషిత నీరు సరఫరా అవుతోందన్నారు. ముఖ్యంగా చౌడేశ్వరి నగర్ నుంచి గంగమ్మ దేవళం వీధి వరకు నాలుగు వార్డులకు తాగునీటి కనెక్టివిటీ ఉండగా, 10, 11, 12, 13 వార్డులకు ప్రధాన పైప్‌లైన్ పూర్తిగా పాడైపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కలుషిత నీరు తాగడం వల్ల వాంతులు, విరోచనాలు, విష జ్వరాలు, చర్మవ్యాధులు వంటి అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఇర్ఫాన్ భాష ఆందోళన వ్యక్తం చేశారు. మురుగునేటి వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతే ఎవరిది బాధ్యత? ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే పరిస్థితిని ప్రభుత్వం తక్షణమే సీరియస్‌గా తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాత పైప్‌లైన్‌లను వెంటనే తొలగించి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి శుద్ధమైన తాగునీరు అందించేవరకు తాము ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని ఇర్ఫాన్ భాష స్పష్టం చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించాలని స్థానికులు ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ ఎల్లయ్య, ఖాలందర్, మైనారిటీ నాయకులు షేక్ మౌలాలి, గౌస్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

ప్రత్తిపాడు హోప్ అధినేత బిషప్ ఇమ్మానీలుమసా

**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలంలో గత కొద్ది రోజుల క్రితం సార్లంక గ్రామంలో అగ్ని ప్రమాదాంలో కాలిన బాధిత కుటుంబాలకు ప్రత్తిపారు నియోజవర్గ ఎమ్మెల్యే వవరుల సత్య ప్రభ రాజా సూచనలతో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైనకాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు. బిషప్ డాక్టర్.దొమ్మేటి సామ్యూల్ సాగర్ తాళ్ళరేవు జడ్పిటిసి బాధితులకు. ట్రంకు పెట్టెలు. నిత్యవసర వస్తువులు కంచాలు సబ్బులు వంటివి.అయన చేతుల మీదుగా బాధితులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల సార్ల లంక గిరిజన గ్రామం లో జరిగిన అగ్ని ప్రమాదనికి ఎన్నో ఇల్లు కాలిపోయాయని గుర్తించి నష్టాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని ప్రత్తిపాడు కేంద్రంగా హోప్ ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి హోప్ ఫౌండేషన్ అధినేతలు . బిషఫ్ ఇమ్మానియేలు మాస. బిషప్ జాన్ మసా. బషఫ్ ఏసుదాసు మాస. సోదరులు స్పందించి ఆపదలో ఉన్నవారికి ఆకలితో ఉన్నవారికి హోఫ్ ఫౌండేషన్ తరపున సహాయం పడటం చేయటం లో భాగంగా ఈరోజు సార్లు లంక గ్రామస్తులకు ఇక్కడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని అన్నారు రోడ్డు మార్గం ఎంతో ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ నన్ను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి నాతో ఈ యొక్క గొప్ప కార్యక్రమాన్ని జరిపించినందుకు నాకెంతగానో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.అదే విదంగా హోఫ్ పౌడేషన్. సోదరులు మాట్లాడుతూ గత రెండు వారాల క్రితం జరిగిన ఘోరాన్ని. వైకే. టి వి. న్యూస్ ఛానల్లో వచ్చిన వార్తను చూసి మేము ఎంతగానో బాధింపబాడ్డం వెంటనే స్పందించి వరుపుల సత్యప్రభ రాజా స్ఫూర్తి సూచనలతో బాధితులకు ఏమి ఇవ్వాలి అని ఆలోచనలో కొన్ని చెప్పటం జరిగిందని





అవి వీళ్ళకు అందించడం ఇప్పుడు జరిగిందని అన్నారు అంతేకాకుండా హోప్ ఫౌండేషన్ రానున్న కాలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మా గురించి మీరు ప్రార్థన చేయాలని మిమ్మ లను ఎంతగానో వేడుకుంటూ ఆ దేవుని ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ మీకు ఉండాలని మళ్లీ ఆ దేవుని తోడు ఉంటే మళ్ళీ వస్తామని అన్నారు

# శాంతిభద్రతల పరిరక్షణలో ఏఆర్ పోలీసుల పాత్ర కీలకం: జిల్లా ఎస్పీ



**బాపట్ల ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ పోలీస్ బలగాలు (ఏఆర్ విభాగం) కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. వృత్తిపరమైన, వ్యక్తిగత క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపై ఉందన్నారు.బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా సాయుధ పోలీసు బలగాలకు నిర్వహించిన "డీ-మొబిలైజేషన్" ముగింపు కార్యక్రమంలో ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరేడ్‌ను పరిశీలించి పోలీసు ప్లటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్, బ్యాండ్ ప్రదర్శన చక్కగా నిర్వహించిన సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఏఆర్ సిబ్బంది నైపుణ్యాల పెంపునకు ప్రతి సంవత్సరం మొబిలైజేషన్ శిక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి జనవరి 19 నుంచి 15 రోజులపాటు జిల్లాలోని 307 మంది అధికారులు, సిబ్బందికి ఇన్‌డోర్, అవుట్‌డోర్ తరగతులు నిర్వహించామని చెప్పారు. ఆధునిక ఆయుధాల వినియోగం, ఫైరింగ్ ప్రాక్టీస్, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, వీఐపీ ఎస్కార్ట్స్, పీఎస్‌వో విధులు, బందోబస్తు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించామని వివరించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎక్కడైనా శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం ఏఆర్ విభాగానికే ఉందన్నారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ తెలిపారు. మెగా మెడికల్ క్యాంపుల నిర్వహణ, ఎస్పీ సంపర్క్, పోలీస్ సహచర ఓపెన్ హౌస్ కార్యక్రమాల ద్వారా సిబ్బంది సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. త్వరలో బాపట్లలో పోలీస్ వెల్ఫేర్ క్యాంటీన్ ఏర్పాటు చేసి సబ్సిడీ ధరలకు నిత్యావసర సరుకులు అందించనున్నట్లు వెల్లడించారు.సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడంతో పాటు విధుల్లో క్రమశిక్షణ పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి పోలీస్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఇంచార్జ్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, సీఐలు, ఏఆర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి అనాధలైన నలుగురు పిల్లలు



**గుడిబండ, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 5: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, :** గుడిబండ మం డలలో రాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ముదిగుబ్బ గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మమ్మ (కూలీ పనులు, చిన్నపాటి పొలం ఆధారంగా జీవనం) గురువారం తెల్లవారుజామున హిందూపురం మార్కెట్‌కు చింతపండును తరలించేందుకు ఆటోలో బయలుదేరింది. ఉదయం 5:30 గంటల సమయంలో పరిగి చెరువు వెనుక ఆటోలో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఇకపోతే, లక్ష్మమ్మ భర్త రాజగోపాల్ గతంలో విద్యుత్ ఘాతంతో మృతి చెందగా, ఇప్పుడు భార్య కూడా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో వారి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు అనాథలయ్యారు. గ్రామంలో భార్యాభర్తలు ఇద్దరూ కలిసిమెలిసి జీవించేవారని, వారి అకాల మరణం గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు -- అధికారులు వెంటనే స్పందించి ఆ పిల్లలను ఆదుకోవాలని కోరుతున్నారు.

# మడకశిర ఆర్డీఓ కార్యాలయంపై జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మడకశిర ,( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 5: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, :** మడకశిర ఆర్డీఓ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ఆయన కార్యాలయంలోని విభాగాలను పరిశీలించి, రికార్డు రూమ్‌ను స్వయంగా పరిశీలించారు. పాత రికార్డులను భద్రపరచడమే కాకుండా, కార్యాలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. పారదర్శకత పెంచేందుకు ప్రతి ఫైలను తప్పనిసరిగా 'ఈ-ఆఫీస్' ద్వారా పంపాలని సిబ్బందికి ఆదేశించారు. ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి, సమయపాలన పాటించాలని సూచించారు. కొత్తగా ఏర్పడిన మడకశిర డివిజన్‌కు అవసరమైన రికార్డులను పెనుకొండ నుండి త్వరగా తీసుకురావాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు.తదుపరి, జాయింట్ కలెక్టర్ మడకశిర తహశీల్దార్ కార్యాలయాన్ని కూడా తనిఖీ చేశారు. మ్యుటేషన్ ఫైళ్లను పరిశీలించి, డిజిటల్ రికార్డులు, కార్యాలయ రిజిస్టర్ల నిర్వహణను సమీక్షించారు. నిర్దేశించిన విధానం ప్రకారం అన్ని రికార్డులను సక్రమంగా తయారు చేసి నిర్వహించాలని తహశీల్దార్ మరియు సిబ్బందిని ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో మడకశిర ఆర్డీఓ కార్యాలయంలో క్రమశిక్షణ, పారదర్శకత, సమయపాలనపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం స్పష్టమైంది. అధికారుల సూచనలు అమలులోకి వస్తే, ప్రజలకు సేవలు మరింత వేగంగా, సమర్థవంతంగా అందే అవకాశం ఉంది.

# ప్రజా ప్రతినిధుల దృష్టికి సాగునీటి సమస్యలు...



**హోళగుంద,ఫిబ్రవరి 05, ప్రజా జ్యోతి న్యూస్ –** రాష్ట్ర రాజధాని అమరావతి నందు గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన మన నీరు – మన భవిష్యత్తు కార్యక్ర మానికి సాగునీటి సంఘం అధ్యక్షులు హాజరై రైతుల సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎల్ఎల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ టిప్పు సుల్తాన్ లు మాట్లాడుతూ తుంగభద్ర దిగువ కాలువ నుండి విడుదలవుతున్న ఎల్ఎల్సీ దిగువ కాలువకు సంబంధించిన కంట్రోల్ పాయింట్లు,డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సంబంధించి పలు సమస్యలపై ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. సమస్యలపై సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందించి నిధులు మంజూరుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా సాగునీటి సంఘాల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేయడమే కాక రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు సాగునీటి సంఘాలు కృషి చేస్తున్నాయని తెలియజేశారు. సాగు నీటి సంఘం అధ్యక్షుడు ఉస్మాన్,ఉపాధ్యక్షుడు సిద్దిక్ సాబ్, జోండే రామచంద్ర,మండల మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బంగారు పతకం విజేతను సన్మానించిన ఆత్మకూరు ఆర్డీవో బి.పావని



**ఆత్మకూరు ఫిబ్రవరి 05,ప్రజా జ్యోతి:**నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థి సయ్యద్ మొహిద్దిన్ ఖాదరి పెన్కాక్ సిలాట్ అనే యుద్ధకళ పోటీలో నేషనల్ ఛాంపియన్షిప్ లో పాల్గొని జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించిన విషయం తెలుసుకున్న ఆత్మకూరు ఆర్డీవో బి.పావని గురువారం సయ్యద్ మొహిద్దిన్ ఖాదరి మరియు వారి కుటుంబ సభ్యులను తన కార్యాలయానికి ఆహ్వానించి సయ్యద్ మొహిద్దిన్ ఖాదరి ను అభినందిస్తూ ఘనంగా సత్కరించి ప్రోత్సాహక బహుమతిని అందించారు. వీరితోపాటు వీరి కోచ్ సాయి ను మరియు విద్యార్థి తల్లిదండ్రులు సయ్యద్ జలీల్,సయ్యద్ ఆయిషా బేగం మరియు ఈ విద్యార్థి చదివే మేధా స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్యను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్డీవో బి పావని మాట్లాడుతూ ఎంతో కష్టతరమైన వైవిధ్యమైన యుద్ధకళ పోటీలో జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించడం ఆత్మకూరుకు గర్వకారణం అని ఇటువంటి పతకాలు మరిన్ని సాధించి ఆత్మకూరుకు,నెల్లూరు జిల్లాకు,ఆంధ్రప్రదేశ్ కు మంచి పేరు నిలబెట్టాలని ఆర్డిఓ అభినందించారు.తమను అభినందించిన ఆర్డిఓ మేడం గారికి మొహిద్దిన్ ఖాదిరి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలుపుతూ వారిని సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ బిడ్డను ఘనంగా సత్కరించిన ఆర్డీవో గారికి రుణపడి ఉంటామని అలాగే అవార్డు అందుకున్న సందర్భంగా తమను అభినందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తండ్రి జలీల్ పాఠశాల సిబ్బంది ఇందిరా,రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్తీశ్వరాలయంలో శివరాత్రి సందర్భంగా ఘనంగా సన్నాహాలు!



**ఫిబ్రవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు అగస్త్యేశ్వర ఆలయం నందు 15-02-2026 ఆదివారము మహాశివరాత్రి ఉత్సవములను అత్యంత వైభవంగా ఎన్నడూ లేని విధంగా నిర్వహించుటకు సన్నాహాలు ఏర్పాటు చేస్తున్నామని శివరాత్రి ఉత్సవాల బ్రోచర్ను ఆలయ కార్యనిర్వహణాధికారి కే.వీ రమణ ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి పాలకమండలి సభ్యులు మరియు అర్చకులు విడుదల చేశారు. మహాశివరాత్రి ఉత్సవములలో భాగంగా తెల్లవారుజామున 3 గంటలకు స్వామివారి సుప్రభాత సేవతో ప్రారంభం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు అమ్మవారికి విశేష కుంకుమార్చనలు 6 గం. రుద్ర హోమం 10 గం స్వామి అమ్మవార్ల కళ్యాణము తదనంతరం మధ్యాహ్నం 1 గం॥ కు అన్నదాన కార్యక్రమము సాయంత్రం 6 గం॥ భరతనాట్యం, 7 గం॥ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవము, 9 గం॥ కోలాటం 10 గం॥ మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు లింగోద్భవ సమయమున లక్ష బిల్వార్చన కార్యక్రమములు చాలా ఘనంగా జరుగును. కావున భక్తాదులందరూ వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా తెలియజేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి కే.వి.రమణ ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి మరియు పాలక మండలి సభ్యులు తెలియజేశారు.

# రాపాక గ్రామంలో ప్రారంభమైన విలేజ్ హెల్త్ క్లినిక్ పనులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం రాపాక గ్రామంలో ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు రూ. 36 లక్షల అంచనా వ్యయంతో విలేజ్ హెల్త్ క్లినిక్ పనులను ప్రారంభించారు. ఈ మేరకు టీడీపీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు , మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు తో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు ,కొంచాడ గొల్లయ్య ,కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే లక్ష్యంగా కొనసాగుతున్న పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్

గ్రామాలు--కాలనీల్లో మహిళా భద్రత పై విస్తృత అవగాహన



**ఫిబ్రవరి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, "మహిళా భద్రత స్పెషల్ డ్రైవ్"లో భాగంగా వై.ఎస్.ఆర్ కడప జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, కాలనీలు,పాఠశాలల్లో, పట్టణ ప్రాంతాల్లో పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ అధికారులుగురువారం గ్రామాలు, కాలనీలను సందర్శించి మహిళలు, యువతులు, బాలికలతో ముఖాముఖి మాట్లాడి వారి భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ, గౌరవం, హక్కుల పరిరక్షణకు సంబంధించిన భారత న్యాయ సంహిత లోని ముఖ్యమైన చట్టాలు, శిక్షల వివరాలు, వాటి ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు.మహిళలపై జరిగే వేధింపులు, గృహ హింస, బాలికలపై నేరాలు వంటి సంఘటనలు జరిగితే భయపడకుండా వెంటనే పోలీస్ సహాయం తీసుకోవాలని సూచించారు.సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని

అపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని

వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు.

మొబైల్ ఫోన్‌లు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఎదురయ్యే ప్రమాదాలను అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ సిబ్బందికి లేదా సైబర్ సెల్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు లేదా సైబర్ మోసాల సమయంలో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు.

డయల్ –112 అత్యవసర పోలీస్ సహాయం

1091 -- మహిళలపై వేధింపులు

181 -- గృహ హింస, మహిళా సహాయం

1098 -- చైల్డ్ లైన్ (పిల్లల రక్షణ)

1930 -- సైబర్ నేరాల టోల్ ఫ్రీ నంబర్

సైబర్ మిత్ర -- సైబర్ అవగాహన, సహాయం

మహిళల భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మండపం గ్రామంలో పర్యటించిన ముద్రగడ..






**ప్రజా జ్యోతి విలేఖరి:బి యస్ వి ప్రసాద్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం మండపం గ్రామం మండపం గ్రామానికి చెందిన అల్లు అప్పలరాజు గారు ఇటీవల కాలంలో స్వర్గస్తులైనారు ఈరోజు వారి నివాసానికి వెళ్లిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు అప్పల రాజు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఆయన మృతి పట్ల గిరిబాబు గారు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అప్పలరాజు గారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ముద్రగడ గిరిబాబు, కోరుకున్నారు

## సీలేరు కాంప్లెక్స్‌లో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలి

-కాంట్రాక్ట్ కార్మికుల విజ్ఞప్తి.



**మోతిగూడెం ప్రజాజ్యోతి పిబ్రవరి 05 :**సీలేరు లో ఏపీ జెన్కో సీలేరు కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు తమ ఆరోగ్య సమస్యలపై చీఫ్ ఇంజనీర్ రాజారావు గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. మోతుగూడెంలో సుమారు 128 మంది, డొంకరాయిలో 40 మంది, అప్పర్ సీలేరులో 42 మంది కలిపి మొత్తం దాదాపు 210 మంది కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.కాంట్రాక్ట్ ద్వారా ఈఎస్ఐ సదుపాయం ఉన్నప్పటికీ, ఏజెన్సీ ప్రాంతంలో ఉండటం వల్ల వైద్య సేవల కోసం దాదాపు 150 కిలోమీటర్లు ప్రయాణించి రాజమండ్రి వెళ్లాల్సి వస్తోందని కార్మికులు వివరించారు. సరైన బస్సు సదుపాయం లేకపోవడం, ప్రయాణ ఖర్చులు భరించలేకపోవడం వల్ల చాలామంది కార్మికులు వైద్యం పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లోనూ ఈఎస్ఐ సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రాణాపాయం కలిగే పరిస్థితి ఉందని తెలిపారు.ఈ నేపథ్యంలో సీలేరు కాంప్లెక్స్ పరిధిలోనే ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని చీఫ్ ఇంజనీర్ రాజారావు ని వారు కోరారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం, జెన్కో యాజమాన్యం దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల నాయకులు పొన్నాడ సన్యాసిరావు, పేపకాయల శ్రీను, పాసి రాజా, కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు మక్కా సాయిబాబు పై జనసేన పార్టీ దృష్టి





– ఆహ్వానం పలికిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి విశ్వక్ షేన్

**జి సిగడాం , ప్రజాజ్యోతి న్యూస్ :**జి సిగడాం మండలం పెంట గ్రామానికి చెందిన మక్కా సాయిబాబు నాయుడు పై జనసేన పార్టీ దృష్టి సారించింది. జిల్లా స్థాయిలో అనేక పదవులు చేసిన అనుభవం ఉన్న సాయిబాబు నాయుడి అవసరం పార్టీ బలోపేతానికి అవ సరం ఉందని భావించి జనసేన పార్టీ ఆయనకు ఆహ్వానం పలికారు.. ఈయన ప్రస్తుతం తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యత నిర్వహిస్తున్నారు. జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా , జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకునిగా వివిధ పదవుల్లో చేసిన అనుభవం ఈయనకు ఉంది. దీంతో ఎన్నో ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన మక్కా సాయిబాబు నాయుడి ని పార్టీలోకి ఆహ్వానం పలుకుతూ ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు ,జన సైనికులు మర్యాదపూర్వకంగా కలిశారు. మీ చేరికతో పార్టీ బలోపేతానికి మరింత బలం చేకూరినట్లు అవుతుందని వారు తెలిపారు. త్వరలో జనసేన పార్టీ అధిష్టానం ద్వారా కూడా ఆహ్వానం లభించవచ్చునని గుసగుసలు వినిపిస్తున్నాయి.అందరి అభిప్రాయం తెలుసుకుని త్వరలోనే నిర్ణయం తెలుపుతానని మక్కాసాయి బాబు నాయుడు తెలిపినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో సాల బత్తుల పైడి రాజు , పొగిరి అప్పలనాయుడు , పైడి రాజు ,కె బాపూజీ , పి శివ , బి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ABబర్ధన్ నగర్ వాసులకు వారు నివాసం ఉంటున్న చోటనే ఇంటి పట్టాలు పక్కా ఇల్లు మంజూరు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్



**గోపవరం ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర గోపవరం మండలం పి పి కుంట దగ్గర ఏ బి బర్ధన్ నగరవాసులు ఏర్పాటుచేసిన సభకు ఆయన హాజరై ఆయన ఈ సభలో మాట్లాడుతూ. అన్ని గ్రామాల అర్హులైన పేద ప్రజలతో ఆనాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జండా పాతి గుడిసెలు వేయించడం జరిగింది నాటి నుండి నేటి వరకు ఆ భూమిని కాపాడుకోవడానికి ఆ గ్రామాల ప్రజలు అటు అధికారులతో ఇటు రాజకీయ పార్టీ నాయకులతో అనేక ఆటుపోట్ల మధ్య ఇబ్బందులు పడుతూ రాత్రనకా పగలనకా ఎండనక వాననక అనేకమైనటువంటి సమస్యలతోటి ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. అక్కడే స్థిర నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇంటి పట్టా కానీ పక్కా ఇండ్లు కానీ మౌలిక సదుపాయాలైనటువంటి రోడ్లు డ్రైనేజీ కరెంటు వీధిదీపాలు ఎలాంటి సదుపాయాలు కల్పించకపోవడంలో అటు రెవెన్యూ అధికారులు ఇటు రాజకీయ నాయకులు అందరూ విఫలమయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల ప్రచారంలో ఇచ్చినటువంటి గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల రెండు సెంట్లు ఇస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి ఞా దీ బర్ధన్ నగర్ వాసుల గోడు వినపడకపోవడం సిగ్గుచేటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అక్కడ ప్రజలు అనేకమార్లు గోపవరం తాసిల్దార్ కార్యాలయాలు చుట్టూ బద్వేల్ ఆర్డీవో కార్యాలయం చుట్టూ మరియు కడప కలెక్టరేట్ వరకు అనేకసార్లు అర్జీ రూపంలో ధర్నాల రూపంలో దీక్షల రూపంలో నిరసనలు తెలియజేసినప్పటికీ ఏ ఒక్క అధికారి పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మొద్దు నిద్ర విడిచి ఆ ఖాళీలలో నివాసం ఉంటున్న అర్హులైన వారందరికీ ఇంటి పట్టా పక్కా ఇల్లు మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా స్థానికంగా ఉన్నటువంటి అటు వైసిపి ఇటు టిడిపి నాయకులంతా ఒక్కటిగా అయ్యి కోట్లాది రూపాయలు విలువ చేసే ఆ భూమిని ఏదో విధంగా కబ్జా చేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని వారిపై దృష్టి సాధించి కబ్జాకు పాల్పడుతున్నటువంటి భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టి అక్కడి పేద ప్రజలకు తక్షణమే వాళ్ళ సమస్యలకు పరిష్కారం చూపాలని వారు కోరారు లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కడప జిల్లా వ్యాప్తంగా విస్తృతమైన ఉద్యమాలు చేపడతామని వారు రెవెన్యూ అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా సహాయ కార్యదర్శిలు పివి రమణ ఇమ్మానియేల్ గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ నాగరాజు విజయమ్మ ఏరియా కార్యవర్గ సభ్యులు ఖాదర్ భాష సలోమి ఓబులమ్మ శాఖ కార్యదర్శులు వెంకటయ్య ఓబులేసు కమిటీ సభ్యులు పెంచలయ్య వెంకటేశు లక్ష్మమ్మ సుప్రజ రమాదేవి బి బి మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విధుల పట్ల అలసత్వం వహిస్తున్న సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

ఆలిండియా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్




**పోరుమామిళ్ల, అర్బన్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆలిండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న మరియు ఫణి రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పోరుమామిళ్లలో వారు విలేకరులతో మాట్లాడుతూ సచివాలయాల పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు.ప్రజల ఇబ్బందులు – సిబ్బంది సాకులు సచివాలయాలకు వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చే సామాన్య ప్రజలను సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. సర్వేలు ఉన్నాయని, సర్వర్ పనిచేయడం లేదని కారణాలు చెబుతూ ప్రజలను గంటల తరబడి వేచి చూసేలా చేస్తున్నారని మండిపడ్డారు.సెల్ ఫోన్ల వ్యాపకం: కార్యాలయాల్లో కుర్చీలలో కూర్చొని సెల్ ఫోన్లు చూసుకోవడానికి ఉన్న తీరిక, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎందుకు లేదని వారు నిలదీశారు.అధికారుల పర్యవేక్షణ కరువు సచివాలయ సిబ్బందిపై పైస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపించిందని, అందుకే వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గంగన్న ఆరోపించారు. తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## కృత్రిమ మేధతోనే ఉజ్వల భవిష్యత్తు

మాజీ ఎమ్మెల్యే శివరామనంద సరస్వతి



**పోరుమామిళ్ల అర్బన్ ఫ్రిబవరి 05(ప్రజా జ్యోతి ప్రతినిధి)** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏఐ)పై పట్టు సాధించి భవిష్యత్తులో అద్భుతమైన అవకాశాలను అందుకోవాలని మాజీ ఎమ్మెల్యే శివరామనంద సరస్వతి పిలుపునిచ్చారు.గురువారం పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.అత్యాధునిక సౌకర్యాలు కళాశాలలో విద్యార్థుల కోసం అన్ని రకాల హంగులతో, నూతన సాంకేతికతతో కూడిన కంప్యూటర్ ల్యాబ్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రగతి పథంలో కళాశాల వినూత్న కార్యక్రమాలతో కళాశాల అభివృద్ధి పథంలో పయనించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో ఇలాంటి వసతులు కల్పించడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.నైపుణ్యాభివృద్ధి కేవలం డిగ్రీ పట్టా పొందడమే కాకుండా, కంప్యూటర్ పరిజ్ఞానం మరియు సాఫ్ట్‌వేర్ నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే ఉద్యోగ మార్కెట్‌లో రాణించగలరని విద్యార్థులకు సూచించారు.

# రేవంత్ సర్టిఫికెట్ వెనక్కి తీసుకోండి

## హార్వార్డ్ వర్శిటీకి ప్రవీణ్ లెటర్

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ ఇటీవల జారీ చేసిన సర్టిఫికెట్‌పై తీవ్ర వివాదం రేగింది. ఈ సర్టిఫికెట్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అదే యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గురువారం హార్వర్డ్ అధ్యక్షుడికి, డీన్‌కు ఘాటైన ఈ-మెయిల్ పంపారు. దేశంలోనే అత్యధికంగా 89 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న, ఓటుకు నోటు కేసులో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికి జైలు జీవితం గడిపిన వ్యక్తికి హార్వర్డ్ సర్టిఫికెట్ ఇవ్వడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రవీణ్ కుమార్ తన లేఖలో సీఎం రేవంత్ రెడ్డి ట్రాక్ రికార్డును ప్రస్తావిస్తూ తీవ్రమైన ఆరోపణలు చేశారు. "దేశంలో ఏ ముఖ్యమంత్రి ఎదుర్కోనన్ని క్రిమినల్ కేసులు (89) ఎదుర్కొంటూ, ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి దొరికి, దాదాపుగా 50 రోజులు జైలులో గడిపి, ఇప్పుడు సీఎంగా పలు కుంభకోణాలకు పాల్పడుతూ, తెలంగాణ ప్రజల మీద ప్రతీకారం తీర్చుకుంటున్నారు. ప్రతిచోటా ప్రత్యర్థులపై అభ్యంతరకరమైన భాషను ప్రయోగిస్తున్న ఇలాంటి రాజకీయ నాయకుడు 21వ శతాబ్దానికి పనికిరాడు. ప్రాచీన రాతి యుగంలో కూడా ఇలాంటి నాయకులు ఉండి ఉండరు. ఇంతటి ట్రాక్ రికార్డు ఉన్న నాయకుడికి హార్వర్డ్ యూనివర్సిటీ సర్టిఫికెట్ ఇవ్వడం దేనికి సంకేతం?" అని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తాను హార్వర్డ్‌కు పంపిన ఈ-మెయిల్ సారాంశాన్ని ఆయన మీడియాకు విడుదల చేశారు.

గౌరవనీయ అధ్యక్షులు మిస్టర్ అలన్ గార్బర్, డీన్ మిస్టర్ వెయిన్‌స్టీన్‌లకు,

హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ (ఊఖూ) పూర్వ విద్యార్థిగా (ఓఅ-ఓఖం 2012, ఎడ్వర్డ్ ఎస్ మాసన్ ఫెలో) నేను ఈ లేఖను తీవ్రమైన నిరాశ, ఆగ్రహంతో రాస్తున్నాను. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ అనుముల రేవంత్ రెడ్డికి '21వ శతాబ్దంలో నాయకత్వం: గందరగోళం, సంఘర్షణ, ధైర్యం' అనే ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లో సర్టిఫికెట్ ఇవ్వడాన్ని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.



మీ ఈ నిర్ణయం, సంస్థాగత బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా ఉంది. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ంఆఖీ) విశ్లేషించిన అఫిడవిట్ల ప్రకారం, శ్రీ రెడ్డిపై 89 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇది భారత దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధికం. వీటిలో 72 తీవ్రమైన ఎఖఅ సెక్షన్ల కింద నమోదైన కేసులున్నాయి. 2015లో అపఖ్యాతి పాలైన ఓటుకు నోటు కుంభకోణంలో, తోటి శాసనసభ్యుడికి లంచం ఇవ్వజూపుతుండగా తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయన్ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసులో ఆయన అరెస్ట్ అయి, దాదాపు 50 రోజులు జైలులో ఉన్నారు.అలాంటి వ్యక్తి ఇప్పుడు ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపిస్తూ, బహిరంగంగా కుల, మతపరమైన విభజన రాజకీయాలకు పాల్పడుతున్నారు. ప్రత్యర్థులపై, వారి కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన, అన్‌పార్లమెంటరీ భాషను ప్రయోగిస్తున్నారు. ప్రత్యర్థులను వేధించడానికి తప్పుడు కేసులను ఆయుధంగా వాడుతున్నారు. ఆయన ప్రవర్తన, ఊఖూ తన తరగతి గదుల్లో నేర్పుతుందని చెప్పుకునే నైతిక నాయకత్వం, నాగరికత, ప్రజాసేవ వంటి విలువలను అపహాస్యం చేస్తోంది.సుమారు 400 ఏళ్లుగా ప్రపంచవ్యాప్తంగా నైతిక విలువలతో కూడిన నాయకులను తయారు చేస్తున్న హార్వర్డ్ కెన్నెడీ స్కూల్, ఇంతటి వివాదాస్పద నేపథ్యం ఉన్న రాజకీయ నాయకులకు సర్టిఫికెట్లు ఇచ్చే స్థాయికి ఎలా దిగజారింది? రేవంత్ రెడ్డికి అడ్మిషన్ ఇచ్చేటప్పుడు కనీస నేపథ్య విచారణ, అధికారిక ఇంటర్వ్యూ లేదా తగిన శ్రద్ధ తీసుకున్నట్టు కనిపించడం లేదు. హార్వర్డ్ కేవలం ప్రతిష్ఠ లేదా ఫీజుల కోసం వివాదాస్పద వ్యక్తులకు ఇలాంటి చిన్న ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లను 'అమ్ముకుంటోంది' అనిపిస్తోంది.ఇలా చేయడం ద్వారా అవినీతిపరులైన నాయకులు తమ నైతిక తప్పిదాలను, నేరాలను కప్పిపుచ్చుకుని, చట్టబద్ధత అనే ముసుగును ధరించడానికి అవకాశం కల్పిస్తున్నారు. ఇది నాయకత్వం కాదు, నమ్మక ద్రోహం.నేను చదువుకున్న సంస్థ, నిజాయితీ కంటే ప్రజాదరణకు ప్రాధాన్యత ఇస్తూ ఈ స్థాయికి దిగజారినందుకు సిగ్గుపడుతున్నాను. దయచేసి ఈ సర్టిఫికెట్‌ను తక్షణమే రద్దు చేయండి. భవిష్యత్తులో ఇలాంటి తీవ్రమైన ఇబ్బందులు పునరావృతం కాకుండా ఉండేందుకు మీ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌ల అడ్మిషన్ ప్రక్రియలను పునఃపరిశీలించండి. మీరు చర్యలు తీసుకోకపోతే, హార్వర్డ్ ప్రతిష్ఠ ఇప్పుడు అత్యధిక ధరకు లేదా అత్యంత అపఖ్యాతి పాలైన వారికి అమ్ముడుపోతోందని నిర్ధారణ అవుతుంది. హార్వర్డ్‌కు సిగ్గుచేటు! మీ తక్షణ స్పందన, కచ్చితమైన చర్య కోసం నేను ఎదురుచూస్తున్నాను

# పక్కా ప్లాన్ తో గులాబీ వ్యూహం

**హైదరాబాద్ :** పురపోరుతో మళ్లీ గాడిన పడి పూర్వవైభవం దిశగా సాగాలని భారత రాష్ట్ర సమితి ఆశాభావంగా వెళ్తోంది. సర్పంచ్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు దక్కించుకోవాలని గులాబీ పార్టీ భావిస్తోంది. బాకీ కార్డుల ద్వారా కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే పదేళ్ల కేసీఆర్ హయాంలో చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఇందుకోసం మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు పార్టీ తరపున సమన్వయకర్తలను కూడా నియమించారు. పెద్దపెద్ద సమావేశాలు, రోడ్ షోలు లేకుండా స్థానికంగానే ప్రచారం నిర్వహించాలని బీఆర్?ఎస్ నిర్ణయించింది.వరుస ఎన్నికల్లో ఓటమితో ఇబ్బంది పడుతున్న భారత రాష్ట్ర సమితి ఇటీవలి పంచాయతీ ఎన్నికల ఫలితాలతో కాస్త హుషారుగా కనిపిస్తోంది. సర్పంచ్ ఎన్నికల్లో నాలుగు వేలకు పైచిలుకు స్థానాలు పార్టీ మద్దతు దారులు గెలుపు పొందారని అంటున్న బీఆర్?ఎస్ అదే ఉత్సాహంతో పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగుతోంది. ఎన్నికలు జరుగుతున్న 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలో మెరుగైన సంఖ్యలో స్థానాలే లక్ష్యంగా ముందుకెళ్తోంది. ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా ఉమ్మడి జిల్లాల వారీగా ప్రజాప్రతినిధులు, ఇన్చార్జులు పార్టీ జిల్లా అధ్యక్షులతో హరీశ్ రావు, కేటీఆర్?లు సమావేశమయ్యారు.ఆయా పట్టణ ప్రాంతాల్లో ఎన్నికల సన్నద్ధతను సమీక్షించి నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో గెలుపు ఆవశ్యకత గురించి వారికి పూర్తిస్థాయిలో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు పంచాయతీ ఎన్నికలే నిదర్శనంగా బీఆర్?ఎస్ అభివర్ణిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో పరిస్థితి మరింత ఆశాజనకంగా ఉంటుందని సద్వినియోగం చేసుకుని పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికల వేళ చేరికలపై కూడా గులాబీ పార్టీ దృష్టి సారించింది. స్థానికంగా మంచి పేరు, రాజకీయంగా బలం ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుంటున్నార లోక్?సభ ఎన్నికలకు ముందు పార్టీని వీడి బీజేపీలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మళ్లీ సొంతగూటికి వచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రతి ఒక్క వార్డులోనూ బరిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ అధికార పార్టీ




ఒక్క వార్డును కూడా ఏకగ్రీవం చేసుకోకుండా చూడాలని అధిష్టానం స్పష్టం చేస్తోంది. అభ్యర్థిత్వాల ఎంపిక విషయంలోనూ పూర్తి జాగ్రత్తగా ఉండాలని గెలుపే ప్రాతిపదికన ఖరారు చేయాలని దిశానిర్దేశం చేస్తోంది. ఒకరి కంటే ఎక్కువ సంఖ్యలో ఆశావహులు ఉన్నచోట అవకాశం రాని వారిని బుజ్జగించి, రెబెల్స్?కు ఆస్కారం లేకుండా చూసేందుకు ప్రణాళికలు వేస్తోందిఎన్నికలు జరుగుతున్న పురపాలికల్లో ప్రత్యేకంగా సమన్వయకర్తలను పార్టీ నియమించింది. ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ వారి సమన్వయంతో జరిగేలా, క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు అధిష్టానానికి చేరవేసేలా ఈ ఏర్పాటు చేశారు. స్థానిక నేతలను సమన్వయం చేయడంతోపాటు అభ్యర్థుల ఎంపిక, నామినేషన్లు, ప్రచారం, వ్యూహం లాంటి వాటిలో సమన్వయకర్తలు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. బాకీ కార్డుల ద్వారా మున్సిపల్ ఎన్నికల ప్రచారం కొనసాగించాలని బీఆర్?ఎస్ తీర్మానించింది. ఇందులోభాగంగా శాసనసభ ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమల్లో వైఫల్యాలు ప్రశ్నిస్తూ ఇంటింటికీ బాకీ కార్డులు పంపిణీ చేయనున్నారు. 25 నెలల కాంగ్రెస్ పాలనలో ఎవరికి ఎంత బాకీ పడ్డారో అందులో ముద్రించారుఇదే సమయంలో పదేళ్ల కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు నాయకత్వం సూచించింది. పూర్తిగా జిల్లాస్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. పెద్దపెద్ద సభలు, సమావేశాలు, రోడ్ షోలు లేకుండా ప్రతి ఓటరును కలిసేలా ఇంటింటి ప్రచారం నిర్వహించేలా వ్యూహాలు రచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా రానున్న శాసనసభ ఎన్నికలకు మార్గం సుగమమం చేసుకోవాలని బీఆర్?ఎస్ భావిస్తోంది. కేసీఆర్?ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలంటే ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు రాబట్టాలని లక్ష్యంగా పెట్టుకొంది.








# 10 వ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ





**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** బద్వేల్ మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న సుమారు 500 మంది విద్యార్థులకు కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణరెడ్డి విద్యా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా సూర్య నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు వస్తున్నాయి అన్నారు. తాను కూడా ఈ పాఠశాల పూర్వ విద్యార్థిని అని చెప్పు కొచ్చారు. మీరు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అలాగే మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు బహుమతులు ఇస్తానన్నారు. పాఠశాల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. అనంతరం యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు డిసిసి బ్యాంక్ ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి గారినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల హెడ్మాస్టర్ వెంకట సుబ్బారెడ్డి యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్షులు ఎస్.దేవానందం, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె.మురళీకృష్ణ, కొండయ్య, సగిలి బాలయ్య, ఆర్. రమణ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,టీడీపీ నాయకులు ఓబుళాపురం రాజశేఖర్, గాజులపల్లి శంకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్, జయ రామి రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు, కొంకుల రాంబాబు,అరవ శ్రీనివాస రెడ్డి, కల్లూరి దుగ్గి రెడ్డి, శంకర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,చిన్నప్ప రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను నమ్మించి గొంతులు కోశారు

## అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆస్తులు సంపాదించారు

**ఆది శ్రీనివాస్,ప్రభుత్వ విప్**

**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమం మాదే. తెలంగాణ మేమే తెచ్చాం. తెలంగాణ అంటే బీఆర్ఎస్ పార్టీ . ఇంత కాలం గులాబీ పార్టీ నాయకులు చెప్పుకొని తిరిగారు. సెంటిమెంటును రగిలించి రాజకీయంగా లబ్దిపొందారు. తెలంగాణ ప్రజలను నమ్మించి గొంతులు కోశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆస్తులు సంపాదించారు. మీ బండరాన్ని మా ముఖ్యమంత్రి ఒక్కొక్కటి బయట పెడతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

మీ అవినీతి అక్రమాలను తెలంగాణ ప్రజల ముందు ఉంచుతున్నారు. మీ జాతిపిత డ్రామాలను ఒక్క దెబ్బతో మా ముఖ్యమంత్రి పటాపంచలు చేశారు. మా సీఎం దెబ్బకు కల్వకుంట్ల కుటుంబం అల్లాడిపోతుంది. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలుస్తున్నాయన్న భయంతో కేటీఆర్, హరీష్ రావు తెగ చించుకుంటున్నారు. మామ మెప్పు కోసం హరీష్ రావు మా ముఖ్యమంత్రి పైన నోరు పారేసుకుంటున్నాడు. హరీష్ రావు.. బూతుపిత ఎవరో.. జాతిపిత ఎవరో తెలంగాణ ప్రజలకు తెలుసు. తెలంగాణ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుని , ఆ తర్వాత అధికార అహంకారంతో కేసీఆర్ మాట్లాడిన భాష బయటకు తీయమంటావా..? నీ మామకు జాతిపిత అని మీకు మీరు బిరుదు ప్రధానం చేస్తే తెలంగాణ ప్రజలు కూడా చప్పట్లు కొట్టాలాఅని ప్రశ్నించారు. అత్తారింటికి దారేది సినిమాలో బ్రహ్మనందం భాస్కరా అవార్డు ఇచ్చుకున్నట్లే ఉంది మీ వ్యవహారం. హరీష్ రావు.. ఎక్కువ నోరు పారేసుకోకు. కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తు ఉర్కుంటారని నువ్వు భావిస్తే అది నీ అజా&ఝునం అవుతుందని అన్నారు

## మారథాన్ ఈవెంట్లలో

## పాల్గొన్న బండ అనిల్ కానిస్టేబుల్

**బండ అనిల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ బి.మహేష్ గితే**

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలంలోని కొత్త పేట గ్రామానికి చెందిన బండ అనిల్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బండ అనిల్ కానిస్టేబుల్ వివిధ రాష్టాలలో నిర్వహిస్తున్న మారథాన్ ఈవెంట్లలో పాల్గొని ఎంతో మంది యువ సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన బండ అనిల్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ బి మహేష్ గీతే ( ఐపీఎస్ ) అభినందించారు .ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ గితే మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇటువంటి పోటీలలో ప్రావీణ్యం సంపాదించి,రాష్ట్ర, దేశ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బండ అనిల్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ఈ యొక్క మారథాన్ లో పాల్గొనడానికి ప్రధాన కారణం ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని వయసుతో సంబంధం లేకుండా,జాయిన్ రన్నింగ్ వంటివి చేయాలని ఇలా చేయడం వల్ల ఆరోగ్యానికి శారీరకంగా మానసికంగా ఇంకా మేలు జరుగుతుందని, ముఖ్యంగా యూత్ డ్రగ్స్ కి దూరంగా ఉండాలని. అన్నారు అనంతరం ఇటీవల ముంబాయిలో జరిగిన మారథాన్ పోటిల్లో పాల్గొని 42.2 కిలోమీటర్లు 3 గంటల 26 నిముషాలలో,రాజస్థాన్ రాష్టంలో జరిగిన ఇండియా బాడర్ లో అత్యంత చలిలో 100కిలోమీటర్లు 14 గంటలలో చేరుకున్నారు. అలాగే కోల్ కత్తా రాష్ట్రంలో జరిగిన మారథాన్ లో పాల్గొని 25 కిలోమీటర్లు 1గంట 56 నిమిషాలలో చేరుకున్నారు. ఢిల్లి లో జరిగిన మారథాన్ లో పాల్గొని 21 కిలోమీటర్లు 1 గంట ముప్పై ఎనిమిది నిముషాలలో చేరుకున్నానని తెలిపారు

## పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.

## వనపర్తిఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి :** వనపర్తిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి,ఎంపీ కాంగ్రెస్ పార్టీనే,నేడు ప్రతిపక్షాలకు ఓటేసిన ప్రయోజనం లేదు.హస్తం గుర్తుపై ఓటేద్దాం అభివృద్ధిని సాధిద్దాం.ఓఒం మేఘారెడ్డితెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయన గురువారం వనపర్తి పట్టణంలోని 12వ వార్డు రాజనగరంలో, వనపర్తి పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు.రాజనగరం 12వ వార్డు

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,